కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్: బుధవారం, 12 జూన్ 2024
సంపుటి: 14, సంచిక: 68, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



02

చిరంజీవికి చంద్రబాబు ప్రత్యేక ఆహ్వానం



02

ఒడిషా కొత్త సిఎంగా గిరిజన నేత

నేటి మోహన్ చరణ్ మాఝి ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న ప్రధాని మోడీ

# 50 రోజుల గడువు కోరిన కేసీఆర్

విద్యుత్ కొనుగోళ్ల దర్యాప్తులో కేసీఆర్‌కు నోటీసులు

జూన్ 30లోగా సమాధానం చెప్పాలని ఆదేశాలు

వివరణ సంతృప్తికరంగా లేకపోతే ప్రత్యక్షంగా హాజరు కావాలి


జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి



హైదరాబాద్ జూన్ 11(నిఘా న్యూస్): తెలంగాణలో విద్యుత్ కొనుగోళ్ల అంశంలో దర్యాప్తు వేగంగా సాగుతోంది. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. యాదాద్రి విద్యుత్కేంద్రం నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ కరెంటు కొనుగోలుకు గత ప్రభుత్వం అనుసరించిన విధానంపై విచారణకు ఏర్పాటైన జస్టిస్ నరసింహారెడ్డి జ్యుడిషియల్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈ అంశంలో కేసీఆర్, సురేశ్ చందా, అజయ్ మిశ్రా సహా 25 మందికి నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. వివరణ ఇచ్చేందుకు కేసీఆర్ మిగతా2లో..

# తప్పు చేసిన వారిని క్షమిస్తే...
# అలవాటుగా మారుతుంది

## ఏపి ఎన్డీయే పక్ష నేతగా ఎన్నికైన బాబు, నేడు ప్రమాణ స్వీకారం



## కక్ష సాధింపులు ఉండవు, తప్పు చేసిన వారిని క్షమించేది లేదు: బాబు

దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టే పరిస్థితి ఉండదు

శిథిల రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు మళ్లిస్తా

స్టేట్ ఫస్ట్ అన్నదే మన నినాదం

అమరావతే మన రాష్ట్ర రాజధాని

ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేంద్రంలో గౌరవం పెరిగింది

పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరానికి నీరు అందిస్తాం

**అమరావతి జూన్ 11(నిఘా న్యూస్):** రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని తీర్పును ప్రజలు ఇచ్చారని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అందుకు అనుగుణంగా స్టేట్ ఫస్ట్ అన్న విధానంతో ముందుకు పోతామని చంద్రబాబు అన్నారు. సిఎం అయినా ఎవరైనా అంతా ఒక్కటేనని, ప్రజలే మనకు ముఖ్యమని అన్నారు. తెదేపా-జనసేన-భాజపా కూటమి శాసనసభా పక్ష భేటీ విజయవాడలో జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'ఎన్డీయే మిగతా2లో..



# మోడీ సమక్షంలో బాబు ప్రమాణ స్వీకారం

కేంద్ర మంత్రి అమిత్ షా తదితరుల రాక

గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో చంద్రబాబు భేటీ

మద్దతు లేఖల సమర్పణ ప్రమాణానికి అనుమతి



విజయవాడ జూన్11(నిఘా న్యూస్): ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడానికి రంగం సిద్ధం అయ్యింది. దీనికి సంబంధించిన మిగతా2లో..

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం

బిజెపి ఎమ్మెల్యేల భేటీలో పురంధేశ్వరి



విజయవాడ జూన్ 11(నిఘా న్యూస్): కూటమిపై ప్రజల విశ్వాసం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించారని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని, బిజెపి ఎమ్మెల్యేల భేటీలో పురంధేశ్వరి అన్నారు. ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఎమ్మెల్యే లతో సమావేశం అయ్యారు. శాసన మిగతా2లో..



## జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

24న ఎంపీల ప్రమాణ స్వీకారం

జూన్ 26న స్పీకర్ ఎన్నిక..!

న్యూఢిల్లీ జూన్11(నిఘా న్యూస్): కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరిన వేళ, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహించేందుకు కసరత్తు మొదలయ్యింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు మిగతా2లో..

# ఆయన నలిగి పోయారు

జైలు వద్ద భువనేశ్వరి పడిన బాధను దగ్గర నుండి చూసాను

ముఖ్యమంత్రి పదవికి చంద్రబాబును ప్రతిపాదించిన పవన్ కళ్యాణ్

కూటమి భేటీలో జనసేనాని వెల్లడి



**అమరావతి జూన్ 11(నిఘా న్యూస్):** గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ విపత్కర పరిస్థితులు ఎదుర్కొందని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రబాబు పేరును పవన్ ప్రతిపాదించారు. కష్టాల్లో ఉన్న ఏపీని గాడిన పెట్టేందుకు చంద్రబాబు లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడు అవసరం అని చెప్పారు. అనంతరం చంద్రబాబును పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్ హాలులో మంగళవారం ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. చంద్రబాబును ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష మిగతా2లో..



# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఛార్జిషీటు దాఖలు

హైదరాబాద్ జూన్ 11(నిఘా న్యూస్): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి మార్చి 10న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు. ఇప్పటి వరకు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావును అరెస్టు చేశారు. ఛార్జిషీట్‌లో ఆరుగురిని నిందితులుగా పేర్కొన్నారు. మరో వైపు అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న నాంపల్లి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ మిగతా2లో..

# తెలంగాణ మంత్రులకు ల్యాండ్ క్రూజర్లు

తమ కార్లకు పూజలు చేసిన మంత్రులు



**హైదరాబాద్ జూన్ 11(నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని మంత్రులందరికీ కొత్త ల్యాండ్ క్రూజర్ కార్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో మంత్రికి ఒక్కో ల్యాండ్ క్రూజర్‌ను కేటాయించారు. ఈ వాహనాలకు ఆయా మంత్రులు పూజలు కూడా నిర్వహించారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రికి మాత్రమే ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్ మిగతా2లో..

# నీట్ పరీక్ష రద్దు కుదరదు

నీట్ అక్రమాలపై పిటిషన్‌ను విచారించిన సుప్రీం

విచారణను జూలై ఎనిమిదికి వాయిదా వేసిన ధర్మాసనం




**న్యూఢిల్లీ జూన్ 11(నిఘా న్యూస్):** వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అవకతవకలు మిగతా2లో..

# తెలంగాణ సిఎం రేవంత్‌కు ఆహ్వానం లేనట్లే..!



నేటి చంద్రబాబు ప్రమాణానికి మోడీ రాక

విజయవాడ చేరుకున్న కేంద్ర మంత్రి అమిత్ షా

చంద్రబాబు నివాసంలో విందు భోజనం

మోడీ రాకతో భారీగా బందోబస్తు ఏర్పాటు

పలువు ఎన్‌డిఏ పాలిత సిఎంల రాక

**అమరావతి జూన్ 11(నిఘా న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటన ఖరారైంది. ఈనెల 12న కేసరపల్లి ఐటి పార్కు ప్రాంగణంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరు కానున్నారు. 12వ తేదీ ఉదయం 8.20 గం.లకు ఢిల్లీ నుండి విమానంలో బయలుదేరి మిగతా2లో..



02

ఆఫ్రికా దేశపు ఉపాధ్యక్షుడి

# దుర్మరణం

విమాన ప్రమాదంలో భార్యతో సహా తొమ్మిది మంది మృత్యువాత

## చిరంజీవికి చంద్రబాబు ప్రత్యేక ఆహ్వానం

**అమరావతి జూన్ 11(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో నటుడు చిరంజీవికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి అగ్రకథానాయకుడు చిరంజీవి హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశిష్ట అతిథిగా హాజరుకావాలని కోరుతూ చిరంజీవికి ప్రత్యేక ఆహ్వానం అందింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన విజయవాడ చేరుకున్నారు. అక్కడ నుంచి ఉదయం జరిగే ఈ కార్యక్రమానికి వెళ్లనున్నట్లు తెలుస్తుంది. రామ్ చరణ్ కూడా హాజరు కానున్నారు. మరోవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు సీఎంగా బాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. తెదేపా, జనసేన, భాజపా కూటమి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ జనసేనకు చిరంజీవి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కూటమి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెట్టారు. పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ఫలితాల అనంతరం చిరంజీవి నివాసానికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

## 50 రోజుల గడువు కోరిన కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

జులై 30 వరకు సమయం అడిగారని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో.. పదేళ్లు సీఎంగా ఉన్న సమయంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించిన విషయాలపై.. వీరి పాత్ర ఏంటో చెప్పాలంటూ పవర్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. 2024, జూన్ 30వ తేదీలోపు కేసీఆర్ సమాధానం ఇవ్వాలంటూ నోటీసుల్లో స్పష్టం చేసింది పవర్ కమిషన్. దీనిపై కేసీఆర్ బృందం స్పందించిందని.. జూల్కై 30వ తేదీలోపు సమాధానం ఇవ్వటానికి సమయం కావాలని కేసీఆర్ కోరినట్లు కమిషన్ వెల్లడిరచింది. జూన్ 30వ తేదీలోపు సమాధానం చెప్పాలని కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ ఇచ్చే సమాధానం సంతృప్తిగా లేకపోతే ప్రత్యక్ష విచారణకు పిలుస్తామని కమిషన్ వివరించింది. జూన్ 30వ తేదీలోపు లిఖితపూర్వక సమాధానం ఇవ్వాల్సి ఉంది కేసీఆర్.. ఆ సమాధానంపై కమిషన్ సంతృప్తి చెందకపోతే.. నేరుగా విచారణకు కేసీఆర్ హాజరుకావాల్సి ఉంటుంది . భద్రాద్రి, యాదాద్రి, ఛత్తీస్ ఘడ్ విద్యుత్ ఒప్పందాలపై అప్పటి సీఎంగా కేసీఆర్ పాత్రపై ఉన్న అనుమానాలు, లోగుట్టుపై ఉన్న సందేహాలకు కేసీఆర్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

సభ పక్ష నేత ఎంపికపై చర్చలు జరిపారు. అధిష్టానం ప్రకటనకు అందరూ కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. అనంతరం పురందేశ్వరి పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి కూటమి సమావేశం జరుగుతున్న ఎ కన్వెన్షన్‌కు బయలుదేరి వెళ్లారు. సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కూటమిపై విశ్వాసంతో మంచి విజయం అందించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన భరోసాను తమ పని తీరుతో నిల బెట్టుకుంటామని స్పష్టం చేశారు.

## జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. జూన్ 24 నుంచి జుల్కై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24-25 తేదీల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండొచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోదీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న తెదేపా, జేడీయూ ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క, రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.

## నీట్ పరీక్ష రద్దు కుదరదు




(మొదటిపేజీ తరువాయి)

జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడిరది. ఇది వీరిరు అనుకున్నంత సులభం కాదు. అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ పక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జుల్కై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్‌టీఏ తమ సమాధానం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ- 2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పి, అంతకంటే ముందే ఓట్ల లెక్కింపు జరుగుతుండగా విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# తప్పు చేసిన వారిని క్షమిస్తే... అలవాటుగా మారుతుంది

(మొదటిపేజీ తరువాయి)



శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజలు చొరవ చూపారు. ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. 14 ఏళ్లుగా సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ముందుకెళ్లాం. ఏపీలో చాలా సమస్యలు ఉన్నాయి. రాష్ట్రం పూర్తిగా శిథిలమైంది. సంక్షోభంలో ఉంది. అన్ని వర్గాలు దెబ్బతిన్నాయి. రైతులు అప్పులపాలయ్యారు. పదేళ్ల తర్వాత రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితి. కక్షపూరిత రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్లాలి. మూడు రాజధానులలంటూ ఆటలాడే పరిస్థితి ఉండదు. అమరావతి రాజధానిగా ఉంటుంది. విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుందాం అన్నారు. అలాగే కర్నూలును కూడా అభివృద్ధి చేద్దామని అన్నారు. నూటికి నూరు శాతం 3 పార్టీల నేతలు, కార్యకర్తలు సమష్టిగా పనిచేశారు. ఎన్నికల్లో 93 శాతం సీట్లు గెలవడం దేశ చరిత్రలో అరుదు. ఎన్నికల్లో 57 శాతం ఓట్లతో ప్రజలు ఆశీర్వదించారు. ప్రజల తీర్పుతో మనందరిలో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలుపొందింది. భాజపా పోటీ చేసిన 10 స్థానాల్లో 8 సీట్లు గెలుచుకుంది. ప్రజలు ఇచ్చిన తీర్పు వల్ల దిల్లీలో అందరూ గౌరవించారు. ప్రజల తీర్పుతో రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగింది. పవన్ కల్యాణ్ సమయస్ఫూర్తిని ఎప్పటికీ మరచిపోలేను. నేను జైలులో ఉన్నప్పుడు ఆయన వచ్చి పరామర్శించారు. తెదేపా, జనసేన పొత్తు పెట్టుకుంటున్నట్లు చెప్పారు. భాజపా, తెదేపా జనసేన కలిసి పోటీ చేస్తాయని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొత్తు పెట్టుకున్నాం. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేశాం..విజయం సాధించామని అన్నారు. మీ అందరి సహకారంతో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నా. కార్యక్రమానికి ప్రధాని మోదీ, ఎన్డీయే నేతలు హాజరవుతున్నారు. సమష్టిగా ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరం. రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్ర నేతలు చెప్పారని అన్నారు. ఓటర్లు ఇచ్చిన తీర్పు రాష్ట్ర చరిత్రలో నిలుస్తుంది. పదవి వచ్చిందని విర్రవీగితే ఇదే పరిస్థితి వస్తుంది. తప్పు చేసిన వారిని క్షమిస్తే అలవాటుగా మారుతుంది. తప్పు చేసిన వారికి చట్టపరంగా శిక్ష పడాల్సిన అవసరం ఉంది. విధ్వంస, కక్షా రాజకీయాలను ప్రక్షాళన చేయాలి. నా కుటుంబానికి అవమానం జరిగింది. గౌరవ సభ కాదు.. కౌరవ సభ అని చెప్పి బయటకు వచ్చా. ప్రజాక్షేత్రంలో గెలిచి గౌరవ సభగా చేసి అడుగు పెడతానని చెప్పా. నా శపథాన్ని ప్రజలు గౌరవించారు. గౌరవించిన ప్రజలను నిలబెట్టాలి. పోలవరం పనులు 72 శాతం పూర్తి చేశాం. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం. నదులను అనుసంధానించి ప్రతి ఎకరానికి నీళ్లందిస్తాం అని అన్నారు. సీఎం పర్యటనల సందర్భంగా షాపులు బంద్ చేయడం, రోడ్లు మూసేయడం, పరదాలు కట్టుకోవడం అవన్నీ ఉండవు. సీఎం కూడా మామూలు మనిషే. మామూలు మనిషిగానే వస్తా. మిత్రుడు పవన్‌తో పాటు మేమంతా సామాన్య వ్యక్తులుగానే వీరి వద్దకు వస్తాం. వీరిలో ఒకరిగా ఉంటాం. హోదా సేవ కోసమే తప్ప.. పెత్తనం కోసం కాదు. కాన్వాయ్ వచ్చే సమయంలో ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని చెప్పాం. ఒక సిగ్నల్‌కి మరో సిగ్నల్‌కి గ్యాప్ పెట్టుకోండి. ఐదు నిమిషాలు లేట్ అయినా పర్వాలేదు కానీ.. ప్రజలకు అసౌకర్యం కలగకూడదని స్పష్టంగా ఆదేశించాం. దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టే పరిస్థితి ఉండదు. ఏ ఒక్కరి ఆత్మగౌరవానికీ భంగం కలగదు. ప్రజాహితం కోసమే పనిచేస్తాం. ప్రతి నిర్ణయం, ప్రతి అడుగు ప్రజల కోసమే ఉంటుంది. 'స్టేట్ ఫస్ట్' అనే నినాదంతో ముందుకెళ్తాం అని ప్రకటించారు.



కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి సముచిత గౌరవం దక్కింది. ముగ్గురు ఎంపీలు కేంద్రంలో మంత్రులుగా ఉండే అవకాశం వచ్చింది. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మకు క్యాబినెట్‌లో చోటు కల్పించారు. సాధారణ వ్యక్తిగా ఉన్న శ్రీనివాస వర్మకు భాజపా ఎంపీ టికెట్ ఇచ్చినపుడే ఆశ్చర్యం కలిగింది. ఆ తర్వాత ఆరా తీస్తే పార్టీ కోసం చాలా కష్టపడ్డాడని తెలిసింది. సామాన్య కార్యకర్తను గుర్తించిన పార్టీ భాజపా తెదేపా, జనసేన కూడా అలా చేస్తున్నాయి. పదేళ్ల మోదీ పరిపాలన దేశప్రతిష్ఠను పెంచింది. ప్రపంచంలో భారతీయులకు గుర్తింపు తీసుకొచ్చింది. మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగబోతోంది. ఆయన కల వికసిత్ భారత్ - 2047. మనది వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఈ లక్ష్యంతో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు.

# ఆయన నలిగి పోయారు

(మొదటిపేజీ తరువాయి)

నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ తీర్మానాన్ని గవర్నర్‌కు పంపనున్నారు. ఆయన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పంపనున్నారు. అనంతరం బుధవారం ఉదయం 11:27 గంటలకు ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తారు. ఎన్నికల్లో కూటమి అద్భుత మెజార్టీతో 164 అసెంబ్లీ స్థానాలు, 21 లోక్ సభ స్థానాలను దక్కించుకుందని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విజయం దేశం మొత్తానికి స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. 'కూటమి ఎలా ఉండాలో అందరం కలిసికట్టుగా చూపించాం. కక్ష సాధింపులు, వ్యక్తిగత దూషణలకు సమయం కాదు. 5 కోట్ల మంది ప్రజలు మనందరిపై నమ్మకం పెట్టుకున్నారు. అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని పవన్ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి కలిసి కట్టుగా పోరాడి అద్భుత విజయాన్ని సొంతం చేసుకుందని చెప్పారు. కూటమి శాసన సభాపక్ష నేతగా చంద్రబాబు పేరును



ప్రతిపాదించిన అనంతరం పవన్ మాట్లాడారు.

'తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు. అందరం కలిసికట్టుగా పోరాడి అద్భుతమైన మెజారిటీలతో గెలిచాం. 164 శాసనసభ స్థానాలు, 21 ఎంపీలను ఎన్డీయే కూటమి దక్కించుకుంది. అద్భుతమైన విజయం ఇది. కూటమి అంటే ఎలా ఉండాలో రాష్ట్ర ప్రజలు కలిసికట్టుగా చూపించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వం అని ఇప్పటం సభలో చెప్పాం.అదే మాటపై నిలబడ్డాం. ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం. తగ్గాం. ప్రజల్లో నమ్మకాన్ని పెంచి అద్భుతమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని స్థాపించ బోతున్నాం. కక్ష సాధింపులకు, వ్యక్తిగత దూషణలకు ఇది సమయం కాదు. మనందరం సమష్టిగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, శాంతి భద్రతల విషయంలో బలంగా నిలబడతామని చెప్పాం. ఉమ్మడి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. నాలుగు దశాబ్దాల అనుభవం, అభివృద్ధిపై అపారమైన అవగాహన, పెట్టుబడులను తీసుకొచ్చే సమర్థత, ప్రతిభ, విదేశాల అధ్యక్షులను తెలుగు రాష్ట్రాల వైపు దృష్టి మళ్లించే శక్తి ఉన్న చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి చాలా అవసరం. ఆయన నలిగిపోయారు. జైల్లో చూశాను. అప్పుడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పడిన బాధను చూశాను. మంచిరోజులు వస్తాయి.. కన్నీళ్లు పెట్టొద్దని చెప్పాను. ఆ రోజులు వచ్చాయి. చంద్రబాబుకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు చెబుతున్నా అద్భుతమైన పాలన అందివ్వాలని కోరుకుంటున్నా అని చెప్పారు.

# మోడీ సమక్షంలో బాబు ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

ప్రక్రియ కూడా పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నారా చంద్రబాబు నాయుడును గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆహ్వానించారు. ఆ క్రమంలో తనకు మద్దతు ఇచ్చిన 163 మంది ఎమ్మెల్యేల జాబితాను ఈ సందర్భంగా గవర్నర్‌కు చంద్రబాబు అందజేశారు. భేటీ అనంతరం రాజ్‌భవన్ నుంచి ఉండవల్లి నివాసానికి బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు కూటమి నేతలు అచ్చన్నాయుడు, నాదెండ్ల మనోహన్, పురందేశ్వరిలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలసి చంద్రబాబును నాయుకుడిగా ఎన్నుకున్నట్లు లేఖ అందించారు. ఆయనను సిఎంగా ఆహ్వానించాలని కోరారు. దీంతో చంద్రబాబు ప్రమాణానికి ల్కెన్ క్లియర్ అయ్యింది. రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఎన్డీయే కూటమి నేతలు కలిశారు. టీడీపీ తరపున అచ్చెన్నాయుడు, బిజెపి నుంచి పురంధేశ్వరి, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. సభా నాయకుడిగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ చేసిన తీర్మానాన్ని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందజేశారు. 164 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు ఎన్డీయే కూటమి నేతలు లేఖ ఇచ్చారు. ఈ తీర్మానాన్ని పరిశీలించిన గవర్నర్ ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కూటమి నేతలను ఆహ్వానించారు.గవర్నర్‌తో భేటీ అనంతరం కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు.

# ఆఫ్రికా దేశపు ఉపాధ్యక్షుడి దుర్మరణం

**న్యూఢిల్లీ జూన్ 11(నిఘా న్యూస్):** తూర్పు ఆఫ్రికా దేశమైన మలావీ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా (51) విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన భార్యతో సహా విమానంలో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మలావీ అధ్యక్షుడు లాజరస్ చక్వేరా కార్యాలయం మంగళవారం నాడు ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించింది. ఒకరోజు జాతీయ సంతాప దినంగా ప్రకటించారు. సంఘటన వివరాల ప్రకారం, మలావీ మాజీ అటార్నీ జనరల్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు చిలిమా సహా మరో తొమ్మిది మంది సైనిక విమానంలో ప్రయాణిస్తుండగా సోమవారం అదృశ్యమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఉత్తర నగరమైన జుజులో విమానం ల్యాండ్ కావడంలో విఫలమైంది. దీంతో రాజధాని లిలాంగ్వేకి తిరిగి రావాలని సందేశం అందింది. కానీ విమానం తిరిగి రాకుండానే అదృశ్యం కావడంతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు పర్వత ప్రాంతంలో విమానం శకలాలను కనుగొన్నారు. ఒక్కరు కూడా ప్రాణాలతో బయట పడకపోవడంతో మలావీలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇది అత్యంత హృదయవిదాకరమైన సంఘటన అని, ఈ విషయం తెలియజేయడానికి విచారం వ్యక్తం చేస్తున్నానని చక్వేరా తెలిపారు. ఈ ఘటనలో ఉపాధ్యక్షుడు సౌలస్ షిలిమా సహా 10 మంది దుర్మరణం చెందినట్లు ఆ దేశాధ్యక్షుడు లాజరస్ చక్వేరా వెల్లడిరచారు. గల్లంత్కెన విమానం శకలాలను గుర్తించామని.. అందులో ఎవరూ ప్రాణాలతో లేరని తెలిపారు. మలావీ ఉపాధ్యక్షుడు, మరో తొమ్మిది మందిని తీసుకెళ్తున్న సైనిక విమానం జూన్ 10న అదృశ్యమైంది. రాజధాని లిలోంగ్వే నుంచి బయలుదేరిన ఆ విమానం 370 కిలోమీటర్ల దూరంలోని జుజు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాల్సి ఉంది. ప్రయాణ సమయం 45 నిమిషాలు. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడ దిగవద్దని, తిరిగి లిలోంగ్వేకు వెళ్లిపోవాలని ఏటీసీ సూచించింది. ఈ క్రమంలోనే రాడార్‌తో విమానం సంబంధాలు తెగిపోయాయి. గల్లంత్కెన విమానం కోసం మలావీ సైన్యం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ వందల మంది సైనికులు, పోలీసులు, అటవీ అధికారులతో ముమ్మరంగా గాలించింది. పొరుగు దేశాల హెలికాప్టర్లు, డ్రోన్లను రంగంలోకి దించింది. అంగోలా దేశ అంతరిక్ష కేంద్రం సహాయాన్ని కోరింది. అమెరికా, బ్రిటన్, నార్వే, ఇజ్రాయెల్ కూడా సహాయం అందించేందుకు ముందుకు వచ్చాయని మలావీ ప్రభుత్వం వెల్లడిరచింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఛార్జిషీటు దాఖలు



(మొదటిపేజీ తరువాయి)

దురుద్దేశంతోనే అరెస్టు చేశారని, కేసులో సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ ఇంకా విచారించాల్సి ఉన్నందున నిందితులకు బెయిల్ మంజూరు చేయొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టును కోరారు. బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తి కావడంతో బుధవారం తీర్పు వెల్లడించనున్నట్టు నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది.

## తెలంగాణ మంత్రులకు ల్యాండ్ క్రూజర్లు




(మొదటిపేజీ తరువాయి)

ల్యాండ్ క్రూజర్ కార్లను సమకూర్చేది. ఇకపై మంత్రులకు కూడా ల్యాండ్ క్రూజర్ వాహనాలను ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్ సమకూర్చింది. ఒక వైపు ఆర్థిక ఇబ్బందులు అంటూనే మరో వైపు మంత్రులకు ల్యాండ్ క్రూజర్ కార్లను కేటాయించడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇటీవల విజయవాడలో భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దిన అనంతరం మంత్రులకు వాహనాలను ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్ కేటాయించింది.

## ఒడిషా కొత్త సిఎంగా గిరిజన నేత

### నేటి మోహన్ చరణ్ మాఝి ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న ప్రధాని మోడీ



**భువనేశ్వర్ జూన్ 11(నిఘా న్యూస్):** ఇటీవలి ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపికి ఆదరణ తగ్గినా, ఒడిషాలో మాత్రం బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నది. దీంతో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒడిషా చేరింది. ఈ క్రమంలో ఒడిశా నూతన ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. మోహన్ చరణ్ మాఝిని ముఖ్యమంత్రిగా బీజేపీ అధిష్ఠానం మంగళవారం ప్రకటించింది. దీనికి ముందు శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా మాఝి ఎన్నికైనట్టు అధిష్ఠానం తరపున పర్యవేక్షకులుగా హాజరైన కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, భూపేంద్ర యాదవ్ ప్రకటించారు. దీంతో నవీన్ పట్నాయక్ సారథ్యం లోని బిజూ జనతాదళ్ 24 ఏళ్ల పాలనకు తెరపడిరది. ఒడిశా తొలి బీజేపీ ముఖ్యమంత్రి ఘనత మోహన్ చరణ్ మాఝికి దక్కింది. ఈ ఎన్నికల్లో కియోంజర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేడీ అభ్యర్థి వీణా మాఝిని 87,815 ఓట్ల ఆధిక్యంతో మోహన్ చరణ్ మాఝి ఓడిరచారు. 2000, 2004లో బీజేపీ, బీజేడీ కలిసికట్టుగా పోటీ చేసినప్పటికీ, ఈసారి బీజేపీ ఒంటరిగా ఎన్నికల బరిలోకి దిగి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. కాగా, మాఝి కొత్త ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులుగా కనక్ వర్ధన్ సింగ్ డియో, ప్రవతి పరిధా ఉండనున్నారు. 147 మంది సభ్యులున్న ఒడిశా అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ 78 సీట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంది. ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే బీజేపీ ఈ విజయాన్ని సాధించింది. కాగా, ఒడిశాలో తొలి బీజేపీ ప్రభుత్వం ఈ నెల 12న ప్రమాణ స్వీకారం చేయనుంది. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో భారీఎత్తున జరుగనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. బీజేడీ అధ్యక్షుడు, అవుట్ గోయింగ్ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను కూడా బీజేపీ ఆహ్వానం పంపింది. పూరీలోని ప్రఖ్యాత జగన్నాథ స్వామికి బీజేపీ తొలి ఆహ్వాన పత్రికను పంపింది. గిరిజన నేతగా మంచి పేరున్న మాఝి 2000లో కియోంజర్ నియోజకవర్గం నుంచి తొలిసారి ఒడిశా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2000 నుంచి 2009 వరకూ రెండుసార్లు ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2019లో తిరిగి ఇదే నియోజవవర్గం నుంచి గెలుపొందారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఆయన చేసి ప్రజాసేవలు, సంస్థాగత నైపుణ్యం ఆయనకు మంచిపేరు తెచ్చిపెట్టాయి.

# తెలంగాణ సిఎం రేవంత్‌కు ఆహ్వానం లేనట్లే..!

(మొదటిపేజీ తరువాయి)

ఉ.10.40.గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. ఉదయం 10.55 గం.లకు అక్కడ నుంచి ఐటి పార్కు ప్రాంగణానికి చేరుకుని ఉ.11 నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.40 గం.లకు గన్నవరం విమానాశ్రయం చేరుకుని 12.45 గం.లకు విమానంలో భువనేశ్వర్ బయల్దేరి వెళ్తారు. మోదీ పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. కాగా సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీతో పాటు, హోం మంత్రి అమిత్ షా హాజరు కానున్నారు. సాధారణంగా ఏద్కెనా కార్యక్రమానికి మోదీ, అమిత్‌షాల్లో ఒకరు మాత్రమే హాజరు అవుతుంటారు. కానీ దీనికి మాత్రం ఇద్దరూ వస్తున్నారు. ఎన్డీయే కూటమిలో టీడీపీ అధినేత ప్రాధాన్యానికి ఇది నిదర్శనంగా చెబుతున్నారు. మరి కొందరు కేంద్ర మంత్రులు, పొరుగు రాష్ట్రాల సీఎంలు కూడా హాజరవుతున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి కొందరు మంత్రులతో ఒక సౌహార్ద ప్రతినిధి బృందం హాజరవుతోంది. పోయిన సారి జగన్మోహన రెడ్డి ప్రమాణ స్వీకారానికి అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్, తమిళనాడు సీఎం స్టాలిన్ హాజరయ్యారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానాలను ఎన్డీయే కూటమి సీఎంలకే పరిమితం చేయడంతో పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రావడం లేదు. ఈ క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌కు కూడా ఆహ్వానం పంపక పోవచ్చని తెలుస్తోంది. ప్రమాణస్వీకార వేదికను బాగా విశాలంగా ఏర్పాటు చేస్తున్నారు. సుమారు ఏభ్కై వేల మంది కూర్చోవడానికి వీలుగా మైదానంలో కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతకు మించి వచ్చిన వారు ప్రాంగణం బయట ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారి కోసం ప్రాంగణం బయట డిజిటల్ తెరలు ఏర్పాటు చేస్తున్నారు. వివిధ జిల్లాల్లో వస్తున్న స్పందనను బట్టి ఈ సభకు సుమారుగా లక్ష నుంచి లక్షన్నర మంది హాజరు కావచ్చునని టీడీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పది వేల వాహనాలు రావచ్చునన్న లెక్కతో వాటికి సరిపోను పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రత్యేక అతిథులుగా జగన్ బాధితులు హాజరవుతున్నారు. జగన్ ప్రభుత్వంలో వేర్వేరు కారణాలతో బాధితులుగా మారిన 112 మందిని గుర్తించి, వారికి ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపించారు. కర్నూలు జిల్లాలో పోలీసులు వేధిస్తున్నారంటూ కుటుంబంతో సహా సామూహికంగా ఆత్మహత్య చేసుకున్న అబ్దుల్ సలాం బంధువులను ఈ కార్యక్రమం కోసం పిలిచారు. అలాగే, ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసి డోర్ డెలివరీ చేసిన దళిత డ్రైవరు సుబ్రహ్మణ్యం కుటుంబసభ్యులకు ఆహ్వానం అందింది. కరోనా సమయంలో మాస్కులు అడిగిన నర్సీపట్నం డాక్టర్ సుధాకర్‌ను వేధించి ఆయన చావుకు సర్కార్ కారణమైంది. ఆయన కుటుంబస భ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# బిఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే



**రామంతపూర్, జూన్ 11 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్,అర్.టి.సీ కాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ బాబు ఈ మద్య కాలంలో అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే కి విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్ కి వెళ్ళి అతనిని పరామర్శించారు. ఆరోగ్యపరిస్థి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు,పసుల ప్రభాకర్ రెడ్డి బోసాని పవన్, సురేష్ అన్న, మల్లికార్జున్, వెంకట రమణ తదితరులు పాల్గోన్నారు.

# లోకేశ్వరంలో బడిబాట ర్యాలీ

## మీ పిల్లలను చేర్పించండి ప్రయోజకులను చేసి పంపించే బాధ్యత మాది



**లోకేశ్వరం, జూన్ 11 (నిఘా న్యూస్):** మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం మీ వంతు, వారి భవిష్యత్తును బంగారం చేయడం మావంతని ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు అన్నారు. మండల కేంద్రమైన లోకేశ్వరంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు ముమ్మరంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటు పాఠశాలలకు దీటుగా అన్ని రకాల మౌలిక వసతులతో పాటు ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాను బోధించి వారి జీవితాన్ని బంగారు మయంచేస్తామని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు జై సుందర్,రోజా సుమలత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవల్లి దేవసేన ఆలయ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా



**చంద్రగిరి, జూన్ 11 (నిఘా న్యూస్):** పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపాన ఆనందగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవికి మహాసముద్రం పట్టాభిరెడ్డి మంగళవారం రాజీనామ చేశారు. రాజీనామా పత్రాన్ని ఆలయ కార్య నిర్వహణాధికారికి అందజేశారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సేవ చేసే భాగ్యం కల్పించిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామి వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ రెండు సంవత్సరాల పదవీ కాలంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన వారికి,మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసారు.

# బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు



**మనోహరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో నమోదు గురించి గ్రామంలో విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులచే విద్యా బోధన, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్, స్కాలర్షిప్స్ తదితర ప్రభుత్వ పథకాలను గూర్చి వివరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా గ్రామంలో మంచి స్పందన వచ్చిందని తెలిపారు.

# బీమా చెక్కు అందజేత



**తూప్రాన్, జూన్ 11 (నిఘా న్యూస్):** రామరాయని మహిపాల్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఇతనికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మెదక్ బ్రాంచ్ లో ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఇతనికి బీమా చెక్కును స్థానిక ఏఎస్ఐ మిసబొద్దీన్ డీజీఎం నరేందర్ నామినిగా ఉన్న రామరాయని స్వప్నకు అందచేశారు. బెనిఫిట్ పత్రము ఇవ్వడం జరిగినది. ఈ పాలసీని ప్రీమియం రూపాయలతో కలిపి ఇవ్వనైనది. పాలసీ తీసుకున్న మూడు నెలల వ్యవధిలో మరణం సంభవించడం జరిగింది. ఈకార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం. నరేందర్, ఆర్ ఎం విజయ్, బ్రాంచ్ మేనేజర్ విమల దేవి, డివో అనిల్ రెడ్డి, ఎస్ ఓ గోవర్ధన్ రెడ్డి, ఎస్ ఓ విజయ రెడ్డి బిడిఎం ఈద నాగరాజు, యు ఎం తలారి రమేష్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ కిషన్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి జితేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు

## సిపిఎం సభ్యుల రాజకీయ తరగతులు ప్రారంభం




**వైరా, జూన్ 11 (నిఘా న్యూస్):** సిపిఐ(ఎం) వైరా పట్టణ పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మదు విద్యాలయంలో జరుగుతున్నవి. మంగళవారం జరిగిన రాజకీయ క్లాసులకు పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఉదయం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు వర్తమాన రాజకీయాలు బోధించారు. నేడు అధికారం దక్కించుకొనే విధంగా దేశ రాజకీయాలు ఉన్నాయని, అధికారం కోసం ప్రజాసమస్యలు గాలికి వదిలేశారని, ఎన్నికలలో గెలుపు కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. భారత వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివేయ బడుతుందని, వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పెరుగుతున్న వేడి వలన వ్యవసాయ పంటల దిగుబడులు తగ్గిపోతున్నాయని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వేంటనే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మధ్యాహ్నం మతం-మతోన్మాదం క్లాసు వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీందర్ బోధించారు. బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలను పెంచుతుందని, లౌకిక రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ క్లాసుల్లో పార్టీ వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వేంకటయ్య, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు పాలు పండ్లు పంపిణీ



**ఖమ్మం టౌన్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం శారీరక మానసికధైర్యం కోసం కరాటే ప్రాక్టీస్ ఎంతో దోహద పడుతుందని ప్రభుత్వం ఈవిధంగా ఆడపిల్లలకు నిరంతరం ఉచిత కరాటే శిక్షణ ఇవ్వాలని ఆడవారిపై జరుగుతున్న దాడులు, హింసలు, అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు గత 40 రోజుల నుండి నిర్వహించబ డుతున్న కరాటే శిక్షణ నిర్వాహకులను శిక్షణ పొందుతున్న చిన్నారులను సీనియర్ నడక సాదకులు డాక్టర్ సీతయ్య, వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం పెవిలియన్ గ్రౌండ్ నందు కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులను పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసి యేషన్ ఆద్వర్యంలో చిన్నారులను ట్రైనింగ్ ఇచ్చిన వారికి ప్రోత్సాహకరంగా పండ్లు, గుడ్లు, బిస్కెట్స్, చాకోలెట్స్ ఇచ్చి వారిపై పూలు జల్లి కురిపించి శుభాకాంక్షలు ఆశీస్సులు అందజేశారు. అనంతరం కరాటే మాస్టర్స్ యం.సాయిరేఖ, పాషా, షకీరాను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ సీతయ్య, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ నేటి పిల్లలు కరాటే విద్యను అభ్యశించడం వలన చక్కని క్రమశిక్షణ కలిగి ఉత్తమ పౌరులు కాగలుగుతారని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు పౌర సమాజం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని అప్పుడే ఆడపిల్లలకు రక్షణ ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారినుంచి రక్షణ కలుగుతుందని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాతలుశ్రీశ్రీనివాస రెడ్డి, షఫీని అభినందించిన వారిలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొండమీద వెంకట్ కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు వెంకట్, సుదర్శన్,మూర్తి, నిరంజన్, శ్రీనివాస్,లింగయ్య, వీరయ్య, కృష్ణారెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రసాద్, దామోదర్ రెడ్డి, తార, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయమే లక్ష్యంగా సేవలు అందించాలి

## ఆర్టీసీ సికింద్రాబాద్ డిఆర్ఎం సురేష్ చౌహాన్



**చెంగిచెర్ల, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రతి ఉద్యోగి మరింత కష్టపడి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆర్టీసీ సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) ఎం సురేష్ చౌహాన్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో పనిచేస్తు అత్యధిక ఆదాయాన్ని తీసుకువచ్చిన ఆదర్శ ఉద్యోగులకు అభినందన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి సంస్థకు నగదు తగ్గినందున ప్రతి డిపోలో లక్ష్యంగా కృషి చేస్తూ అధిక ఆదాయాన్ని సమకూర్చుకుం టున్నట్లు చెప్పారు. సంస్థ ఆర్థికంగా అభివృద్ధి చెందడం వల్ల ఉద్యోగులకు అన్ని రకాల ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు. ప్రయాణికులకు విశిష్ట సేవలు అందించటంతో పాటు మర్యాదగా మెదులు కోవాలని, అమర్యాదగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఇంధనాన్ని పొదుపు చేసిన డ్రైవర్, మెకానికులతో పాటు ఎక్కువ ఆదాయాన్ని తీసుకువచ్చిన కండక్టర్లకు నగదు పురస్కారాలతో పాటు ప్రగతి చక్ర అవార్డులను అందజేశారు. ప్రతి ఉద్యోగి పోటీ తత్వంతో పాటు ఆదాయాన్ని పెంపొందించాలని కోరారు. డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ (మేనేజర్) మెకానికల్ సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) పి.కే.సత్యన్, కుబేరుడు, డిపో సూపర్ వైజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్ల కబ్జాలను ఖాళీ చేయించిన నేతలు



**దేవరుప్పుల, జూన్ 11 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం గ్రామంలో అసంపూర్తి దశలో నిర్మితమై ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లలో స్థానికంగా ఉన్న గ్రామస్తులైన పేదలు ఎటువంటి అనుమతులు లేకుండా రెండు రోజుల క్రితం ఇండ్లలోకి ప్రవేశించగా నిన్న అధికారులు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఆక్రమణ చేసుకున్న గ్రామస్తులైన పేదల వద్దకు వెళ్ళి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి అయిన తరువాతనే అధికారుల అనుమతులతో గ్రామంలో గ్రామసభలు నిర్వహించుకుని లబ్దిదారులను ఎంపిక చేసిన తరువాత ఇండ్ల మంజూరి జరుగు తుందన్నారు. అప్పటి వరకు ఇండ్లను ఖాళీ చేయాలని వాళ్ళు గ్రామస్తులకు సూచించగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు కలిసి అక్రమంగా డబుల్ బెడ్రూంలను ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించారు. తాళాలు వేసి మీతో పాటు ఇంకా నిరుపేదలు ఉన్నారని,వారిని కూడా దృష్టిలో పెట్టుకొని గ్రామస భను నిర్వహించి వీలైనంత త్వరగా అసలైన పేదలకే డబుల్ బెడ్రూం ఇడ్లను పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహ్మద్ జాకీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపెల్లి రవీందర్, మోలుగూరి రమేష్,దుద్దుల పరుష రాములు,దుద్దుల సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య,మహ్మద్ రసూల్,మాజీ సర్పంచ్ చింత సోమయ్య, పులిపంపుల భాస్కర్ పులిపంపుల సురేష్,చింత నిఖిల్, చింత కుమార్, చింత ఉపేందర్,కాంట్రాక్టర్ యాదగిరి గ్రామస్తులున్నారు.

# బీఈడీ చేసిన ఎస్జీటీలకు న్యాయం చేయండి

## బిసిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్



**ముస్తాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ బిటిఏ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎడ్ చేసిన ఎస్జీటిలకు తీవ్ర అన్యాయం జరిగిందని. 20-30 సంవత్సరాలు ఎస్జీటిలుగా వారి సేవలను వినియోగించుకొని ఇప్పుడు వారికీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించకుండా డిఎడ్ అర్హత ఉన్న వారికి మాత్రమే అవకాశం కల్పించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని బిఎడ్ కలిగిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఉన్నత చదువులు, అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించడం కుదరకుంటే వారందరినీ నిర్ద్వందంగా ఉన్నత పాఠశాలలకు ప్రమోట్ చేయాలని ఉపాధ్యాయ సంఘాలన్నీ ముక్తకంఠంతో డిమాండ్ చేస్తూ 2000,01,02 డిఎస్సి.ఎస్జీటిలకు ప్రమోషన్ కల్పించక పోవడం సమంజసం కాదని వెంటనే ప్రభుత్వం ఆలోచించాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బండారి మల్లేశం జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**మౌలాలి, జూన్ 11 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ చైతన్య నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. తన సొంత నిధులతో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించి చాలా రోజులుగా మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలను సందర్శించడం జరిగిందని విద్యార్థులకు కావలసిన మౌలిక వస్తువుల దృష్ట్యా మరుగుదొడ్లు, త్రాగునీరు ఏర్పాటు చేస్తూ అలాగే ఇతర అవసరాల కోసం కూడా కృషి చేస్తానని విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల రెడ్డి, సాయికుమార్, నవీన్ గౌడ్, పూస రమేష్, శేఖర్ గౌడ్, నరసింహ, నిసార్ అహ్మద్ గోరి, స్థానిక నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



**మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు, మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ పార్థివ దేహాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నీలంరెడ్డి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.**

*-ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):*

# కనీస వసతులు కల్పించండి

## ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం



**ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య లత అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ కన్వీనర్, కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ.30 వేల రూపాయల నిధులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మౌలిక సదుపాయాలకు వాడాలని సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య లత, వారి సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్యాన్లు, కుర్చీలు, బాత్రూం డోర్స్ సరిగ్గా లేవని కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది. సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వెంటనే కుర్చీలు ఫ్యాన్లు బాత్రూం డోర్స్ కొనాల్సిందిగా సూచించారు. అదేవిధంగా ఏదైనా అత్యవసర పనులకు నిధులు అవసరమైతే తనను సంప్రదిం చాల్సిందిగా కోరారు. సమావేశంలో డాక్టర్ సౌందర్య లత, పి హెచ్ ఎన్ కరుణా దేవి, సూపర్వైజర్ భోగా ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడికి చారిటబుల్ ట్రస్ట్ సాయం



**వేములవాడ, జూన్ 11 (నిఘా న్యూస్):** కోనాయిపెల్లి గ్రామానికి చెందిన ఏరెల్లి సాయి కుమార్ గత పది రోజుల క్రితం రోడ్ యాక్సిడెంట్ లో గాయపడి ఆసుపత్రిలో చేరిన సాయిని చూసి డాక్టర్ సీరియస్ అని చెప్పడంతో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు చిన్ననాటి బాల్య మిత్రుడి కొడుకు కావడంతో అపెక్స్ ఆసుపత్రిలో మంగళవారం ఆపరేషన్ ఉన్న కారణంగా మన చారిటబుల్ ట్రస్ట్ నుండి 33 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆక్సిడెంట్ లో గాయపడిన సాయి కుమార్ క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం లో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో దంచి కొట్టిన వాన



**తూప్రాన్, జూన్ 11 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. ప్రతి మంగళవారం సంత కావడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు వారికి కావలసిన సరుకులు సేకరించే పనిలో ఉండగా వర్షం కురవడం జరిగింది.



సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ సల్మాన్ రాజ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంధం వినయ్ సాయి, ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

*-లోకేశ్వరం జూన్ 11 (నిఘా న్యూస్):*

## అన్ని వర్గాలకు కాంగ్రెస్ అండ

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, జూన్ 11 (నిఘా న్యూస్):** అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి వెల్లడించారు. తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండల పరిధిలోని, తాండూరు మండల పరిధిలోని, తాండూరు పట్టణ కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం ను మహిళలకు పంపిణీ చేస్తుందని భరోసా కల్పించారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో నిరుపేద మహిళలకు ఆర్థిక భారం తగ్గుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని నమ్మకం కలిగించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల తనిఖీలు



**విశాఖపట్నం, జూన్ 11 (నిఘా న్యూస్):** విశాఖపట్నం ఈనెల13 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో పాఠశాలల బస్సుల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సీజ్ చేయడంతో పాటు యాజమాన్యంపై చర్యలు తీసుకోనున్నట్లు రవాణా శాఖ ఉప కమిషనర్ రాజరత్నం మంగళవారం తెలిపారు. తనిఖీలు జూన్ 13 నుంచి జూన్ 30వ తేదీ వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1,089 స్కూల్ బస్సులకు సర్టిఫికెట్ జారీ చేశామన్నారు.

## మంత్రి బండిని కలిసిన కార్పొరేటర్ రావుల



**కుత్బుల్లాపూర్, జూన్ 11 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు ఆండ్ కన్వీనర్ శేఖర్ యాదవ్ చక్రి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పినే లక్ష్యం: శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్క రిస్తామన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులుగా నరేష్



**ధర్మపురి, జూన్ 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బత్తుల నరేష్, ఉపాధ్యక్షులుగా కోడూరి చంద్రమౌళి, కోశాధికారిగా బత్తుల వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా ఐట్ల లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా కోడూరి కనకయ్య, కొక్కుల రాంనారాయణ, గోనె లక్ష్మీనారాయణ,దేవసాని రాజయ్య,గాలిపెల్లి భూమయ్య, గౌడ తిరుపతి బత్తుల రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గనికి గ్రామ పద్మశాలి సంఘం నాయకులు,కులస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలు మెచ్చే విధంగా పాలన అందించాలి






### అధికారులు తమ వంతు సహకారం అందించాలి

### పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


**వనపర్తి, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రజలు మెచ్చే విధంగా, పారదర్శకమైన ప్రజాపాలన అందించాలని, అందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపంగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఒసి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని, అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.ముందుగా వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగు నీరు, పరిశుభ్రత, వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని అన్నారు. పరిశుభ్రమైన తాగు నీటిని అన్ని కుటుంబాలకు సమానంగా అందించే విధంగా ఆర్.డబ్లు.ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని,గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు ప్రతులు పంపించి పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ద్వారా రైతులకు ఇబ్బంది పెట్టే పని చేయవద్దని, ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు కఠినంగా తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎంతమంది రైతులు వ్యవసాయ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్నారు, వాటి పురోగతి ఎంటి అని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ ఎస్.ఈ లేకపోవడంతో విద్యుత్ సమస్యలపైన మూడు మండలాల నుండి వచ్చిన 24 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై పూర్తిస్థాయి నివేదికను వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. విద్యుత్ అధికారులు ప్రజల సమస్యలను వినడం లేదని పెడచెవిన పెడుతున్నారని వచ్చిన ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించారు. చిన్నంబావి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలు, చెల్లంపాడు గ్రామంలో 700 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఉన్న సమస్యల పూర్తి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల భూ సమస్యల ఫిర్యాదులపై ఫిర్యాదు వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటన



**పాలేరు, జూన్ 11 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 06.30గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో మున్నేరు ప్రొటెక్షన్ వాల్స్ పనులను సందర్శిస్తారని తెలిపారు. 10గంటలకు 60వ డివిజన్ రామన్నపేటలోని జెడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు రఘునాథపాలెం మండలం వి.వెంకటాయ పాలెంలోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో అభివృద్ధి పథకాలపై మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సమీక్షిస్తారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని దానవాయిగూడెం, రామన్నపేట, కామంచికల్, పాటివారి గూడెం, జాన్ బాద్ తండా, పడమటి తండా, దారేడు తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# రామ మార్గంతోనే సమాజంలో శాంతి సుస్థిరతలు



### డాక్టర్.మల్లు వేంకటరెడ్డి

**కర్నూలు/బేతంచెర్ల, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రపంచ సాహిత్యంలో రామకథకు ఎంతో విశిష్టత ఉన్నదని, ప్రపంచంలో ఎన్నెన్నో దేశాలలో ఆయా భాషలలో రామకథ వ్యాప్తి చెందినదని, అటువంటి రామకథను తెలుసుకుని ఆ మార్గంలో జీవించుటకు ప్రయత్నిస్తే సమాజం శాంతి సుస్థిరతలు ఏర్పడతాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ముసలాయచెరువు గ్రామంలో వెలసిన శ్రీ రామాలయం నందు నాలుగు రోజుల కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రచారకులు మద్దయ్య స్వామి ధార్మిక ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు బి.సోమేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు యాళ్ళూరి వెంకట కృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి, అర్చకులు కె.సుంకులయ్య, డి.లక్ష్మయ్య, జె.సంజీవుడు, దొడ్డి తిరిపాలు, కె.సుబ్బారెడ్డి, కె.సుదర్శన రెడ్డి, యం.రమేశ్ రెడ్డి, చల్లా చిన్నపుల్లయ్య, కె.సుబ్బరాయుడు, సి.చిన్నయ్య,జె.సుబ్బరాయుడు,జె.రాంపుల్లయ్య,ఈశ్వరయ్య యం.వెంకటేశ్వర రెడ్డి ఎం.వెంకటేశ్వర్లు, చల్లా పెద్ద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ న్యూ శాంతి నగర్ కాలని ఏ వి డి ఖారా ఫ్యాక్టరీ దగ్గర పొంగుతున్న డ్రైనేజీ నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతూ మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి బిఆర్ఎస్ నాయకులు, కాలనీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. న్యూ శాంతినగర్ ప్రజలు డ్రైనేజీ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అన్నిత్యం కాలనీవాసులు డ్రైనేజీ వల్ల నరక యాతన పడుతున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యే ఈ విషయమై సానుకూలంగా స్పందించారు. శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతల నర్సింహా రెడ్డి, పంగా మహేందర్ రెడ్డి, ఆదేపు గౌతమ్, బత్తుల బాల్ రాజ్, శ్రీనివాస్, కాలనీ కమిటీ సభ్యులు బచ్చ నర్సింహ, బాధే ఆంజనేయులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి దగ్గరవుతున్న బిఆర్ఎస్ నేతలు..!

### చంద్రబాబుకు శుభాకాంక్షలు

### తెలిపిన డిపి రెడ్డి



**అంబర్ పేట్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మరో మారు బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అంబర్ పేట్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కె.దుర్గా ప్రసాద్ రెడ్డి, సీనియర్ బిజెపి నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, బిజెపి మిత్ర పక్షాలుగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో తమకు ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై చంద్రబాబును కలిసి విన్నవించిన ఫోటోను వారు విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు పర్యాయాలు, ఆంధ్రప్రదేశ్ లో ఒక మారు ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్యం వహించిన చంద్రబాబు నాయుడు అభివృద్ధికి చిరునామాగా నిలిచారన్నారు. రెండోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న చంద్రబాబు నాయుడు హాయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## స్వచ్ఛ ఆటోల్లోనే చెత్తను వేయాలి

### నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత



**నల్లకుంట, జూన్ 11 (నిఘా న్యూస్):** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై. అమృత అన్నారు.నల్లకుంట డివిజన్ లోని నరసింహబస్తీ రైల్వే ట్రాక్ సమీపం వద్ద జీవిపి పాయింట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటిలో పోగైన చెత్తను రోడ్లపై బహిరంగ ప్రాంతాల్లో వేయవద్దని సూచించారు. ఇంటింటికి వచ్చే స్వచ్ఛ ఆటోలలో చెత్తను వేయాలని కోరారు. తద్వారా పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారన్నారు. వర్షాకాలం పరిసరాల పరిశుభ్రతపై మరింత దృష్టి సారించాలని, చెత్తను బహిరంగ ప్రాంతాలు రోడ్లపై వేస్తే జిహెచ్ఎంసి వారు జరిమానా విధిస్తారని తెలిపారు. జిహెచ్ఎంసి సర్కిల్ 16 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, బిజెపి నాయకులు జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి..

## పాకాల నుండి బయలుదేరిన నేతలు



**చంద్రగిరి, జూన్ 11 (నిఘా న్యూస్):** పాకాల మండలం నుండి టిడిపి నాయకులు కుటుంబ సభ్యులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవానికి స్థానిక రామకృష్ణ డీలక్స్ నుంచి మంగళవారం సాయంత్రం బస్సులలో బయలుదేరి వారి అభిమానం చాటుకున్నారు. కొంతమంది గ్రామాల నుండి టెంపోలలో, వాహనాలలో అభిమానులు కార్యకర్తలు ప్రమాణ స్వీకారోత్సవానికి బయలు దేరారు.

## కరెంట్ లేక ఎండిపోతున్న పంట

### అడిషనల్ కలెక్టర్ కు విన్నవించిన రైతు



**దేవరుప్పల, జూన్ 11 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, రాంబోజి గూడెంలో కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి, నారు మడికి నీళ్లు అందక పోవడంతో రాంబోజి గూడెం వాగులో చెక్ డ్యాం నుండి ఇసుక తరలిస్తున్నారని నిన్న కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయగా నేడు వాగును సందర్శించడానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ కి విన్నవించుకున్న రైతు.తక్షణమే ఫోన్ లో సంబంధిత అధికారులతో మాట్లాడి సాయంత్రంలోగా కరెంటు వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించిన అడిషనల్ కలెక్టర్.ఈ సందర్భంగా చెప్పిన వెంటనే స్పందించడంతో రైతు హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాలల పునః ప్రారంభం ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశం



**వనపర్తి, జూన్ 11 (నిఘా న్యూస్):** పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. పాఠశాలలు వేసవి సెలవు అనంతరం ఈ విద్యా సంవత్సరంలో బుధవారం నుండి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం వనపర్తి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రేపటి పాఠశాలల పునఃప్రారంభం ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలల అలంకరణతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలకు వెలుచున్న సందర్భంగా పిల్లలకు ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ పార్థివ దేహాన్ని కార్పొరేటర్ బన్నాల గీత దంపతులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

*-చిలుకానగర్, జూన్ 11 (నిఘా న్యూస్):*

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలిగొండ, జూన్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీలో స్లమ్ వాటర్ డ్రైనేజీ పనులకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ప్రగతి నగర్ లో భువనగిరి ప్రజలకు మంచినీటి సదుపాయం కోసం ట్యాంక్ నిర్మాణ పనులు, హౌసింగ్ బోర్డ్‌లో అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులు, సింగన్న గూడెంలో డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద మంచినీటి ట్యాంక్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు చెల్లించాలి

### మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి



**మధిర, జూన్ 11 (నిఘా న్యూస్):** మిషన్ భగీరథ కార్మికులకు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించి ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలని, పని కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు మిషన్ భగీరథ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి బాబురావు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా పని చేస్తారని బాబురావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంబర్ పేట్ లో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాలు జలమయం





**అంబర్ పేట్, జూన్ 11 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ లో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. గంట పాటు కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రహదారులపై మోకాలి లోతు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంబర్ పేట్ పోలీస్ స్టేషన్ ఎదురుగా భారీగా వర్షపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జైస్వాల్ గార్డెన్, తిరుమల నగర్, జిందా తిలస్మాత్ మస్జిద్,గంగానగర్, చే నంబర్, బాపునగర్,సి బ్లాక్, ప్రేమ్ నగర్, మల్లికార్జున్ నగర్, బతుకమ్మ కుంట తదితర ప్రాంతాల్లోని ఇండ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షం పడ్డప్పుడల్లా తాము ఈ సమస్యను ఎదుర్కోవాల్సి జైస్వాల్ గార్డెన్ నివాసి బెదరకోట ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశాడు. మూసారాంబాగ్ బ్రిడ్జి పైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి.

## మాన్‌సూన్ టీమ్స్ అప్రమత్తంగా ఉండాలి

- వాటర్ లాగింగ్ పాయింట్లపై స్పెషల్ ఫోకస్
- మూడు ఎమర్జెన్సీ బృందాల ఏర్పాటు
- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, జూన్ 11 (నిఘా న్యూస్):** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మాన్సూన్ టీమ్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమీషనర్ త్రిశేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదలతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు మూడు షిఫ్ట్ ల్లో పనిచేయుటకు మూడు మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటు చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చోట సూచిక బోర్డులు, ఓపెన్ నాలాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజి, కాలువలలో పూడికలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఏఈ బిక్షపతి మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాధరి కండి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



### పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతాం

**ధర్మపురి, జూన్ 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మారంలో పర్యటించారు.కొత్తపెల్లి గ్రామంలోని మ్యాదరి కండి చెరువును విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మ్యాదరి కండి చెరువుకు సంబంధించి మిగులు నిధుల గురించి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి పరిస్థితి వివరించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేసి వెల్గటూర్, ధర్మారం మండలాల రైతాంగానికి సాగు నీరు అందజేస్తామని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విప్ అడ్లూరి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపై వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. అక్కడే ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపెట్టారు. మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులు పెండింగ్,సమస్యలు వంటి గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విప్ వెంట మండల తహసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఇరిగేషన్ అధికారులు, సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,కాడే సూర్యనారాయణ,పాలకుర్తి రాజేశం గౌడ్,దేవి జనార్ధన్, ఓరేం చిరంజీవి,కొత్త నర్సింహులు,రూప్లా నాయక్, జగన్మోహన్ రెడ్డి, కాంపల్లి రాజేశం, వోడ్నాల శంకరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు మెరుగైన వైద్య సేవలు: డా.స్వప్న



**హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** మహిళ ఆరోగ్య క్లినిక్ తో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని డాక్టర్ స్వప్న వెల్లడించారు. ప్రాథమిక దశలోనే వ్యాధుల లక్షణాలను గుర్తించి, సకాలంలో నాణ్యమైన వైద్యం అందించడమే మహిళా ఆరోగ్య క్లినిక్ ముఖ్య ఉద్దేశం అని వారు మహిళా ఆరోగ్య క్లినిక్ అవశ్యకతను వివరించారు. మంగళవారం హైదరాబాద్ నగర పరిధిలోని అమీర్ పేట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వప్న మహిళ ఆరోగ్య క్లినిక్ లో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఆరోగ్య క్లినిక్ లో క్యాన్సర్ స్క్రీనింగ్, పోషకాహార లోపం, మూత్రనాళాల అనారోగ్య సమస్యలు, నెలవారి సమస్యలు, సంతానలేమి సమస్యలు, తదితర మహిళల వ్యాధుల ను అనుసరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు మధుమేహం, రక్తపోటు, రక్తహీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ఫలితాలను సకాలంలో తెలుసుకుని, మహిళలకు తదుపరి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణను అనుసరించి మహిళలకు తగు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే, కుటుంబం సౌభాగ్యంగ ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు. 50 మంది మహిళలు మహిళ ఆరోగ్య క్లినిక్ ను సద్వినియోగం చేసుకున్నారని వెల్లడించారు. మహిళలు మహిళా ఆరోగ్య క్లినిక్ ను సద్వినియోగం చేసుకుని మహిళలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

# వంట కార్మికులకు 10వేల హామీని అమలు చేయాలి



### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

**వలిగొండ, జూన్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన పెండింగ్ మెస్ బిల్లులు, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో నెలకు 10 వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేసి కోడిగుడ్లు, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేసి, నాణ్యమైన బియ్యాన్ని పాఠశాలలకు పంపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి కలెక్టరేట్ ముందు నిరసన తెలిపి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏ.ఓ జగన్ కి, డీఈఓ కార్యాలయంలో ఏ. డి ప్రశాంత్ రెడ్డికి వేరువేరుగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టినటువంటి మధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం ఇస్తామని దానిని వెంటనే అమలు చేయాలని, మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించరాదని, కార్మికులను తొలగించరాదని, ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, వయసు పై బడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, అదేవిధంగా స్లాబ్ రేటు పెంచుతూ నిత్యవసర వస్తువులన్నిటిని కూడా సరఫరా చేస్తూ పిల్లలకు పౌష్టికాహారం కింద కోడి గుడ్డను కూడా సరఫరా చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు సంధ్య, నిర్మల, లక్ష్మీ, అనసూర్య, వాణి, అండాలు, కృష్ణవేణి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీలో రాణిస్తున్న పరమేష్

- ఆర్థిక స్తోమత లేకనే చదువు కోలేకపోయాను
- 20 మంది యువతకు ఉపాధి కల్పిస్తున్న పరమేష్



**ధర్మపురి, జూన్ 11 (నిఘా న్యూస్):** ఫోటోగ్రఫీ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అప్డేట్ అవుతూ ఫోటోగ్రఫీ తన వృత్తిగా భావించి,ఫోటోగ్రఫీ రంగంతో తన కుటుంబాన్ని పోషించుకుంటూ,కొందరు యువతకు ఉపాధి కల్పిస్తున్న యువకుడు కొమ్ము పరమేష్, ఫోటోగ్రఫీ అంటే చాలా మందికి ఇష్టం కానీ అందులో రాణించి జీవితంలో సక్సెస్ అయిన వాళ్ళు చాలా తక్కువ అలా సక్సెస్ అయిన వాళ్లలో పరమేశ్ ఒక్కరు. సాధరణంగా ఏదైనా అకేషన్ ఉన్నా, లేక పోయినా మనందరికీ ఫోటోలు దిగడమంటే ఇష్టముంటుంది. కానీ తనకు అందమైన లొకేషన్లను,పచ్చటి ప్రకృతిని కెమెరాలో బంధించడమంటేనే ఇష్టమంటున్నాడు.వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన కొమ్ము పరమేష్ చిన్నప్పటి నుండి న్యూస్ పేపర్ వేసేవాడు.పరమేష్ అటు చదువులో మంచి ఉత్తీర్ణత సాధించేవాడు.ఇంజనీరింగ్ చేసి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చెయ్యాలని కోరిక ఉండేది. కానీ ఇంట్లో పేదరికం వాళ్ల కలలు నిరాశయ్యాయి. చదువుకుంటూ ఫోటోగ్రఫీలో శిక్షణ తీసుకోవాలని ఆలోచన రావడంతో కరీంనగర్ లో శిక్షణ తీసుకున్నాడు.పరమేష్ 2009లో స్వంతంగా శ్రీ డిజిటల్ ఫోటో స్టూడియో ప్రారంభించుకున్నాడు.తనకు సత్యం, నారాయణ, యాకుబ్ స్నేహితులు సహకరించారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో పరమేష్ తండ్రి రెండు కాళ్ళు కోల్పోగా,దింతో కుటుంబ భారం పరమేష్ మీద పడింది. చదవాలని ఆశ ఉన్నా, ఆర్థిక పరిస్థితి బాగ లేకపోవడంతో ఫోటో స్టూడియోతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తమ్ముడు శ్రీకాంత్ ను ఉన్నత చదువులు చదివించాడు.అన్న ప్రోత్సాహం,పట్టుదలతో చదివిన శ్రీకాంత్ ఏకంగా 4 ప్రభుత్వ కొలువులు సంపాదించి అన్న కష్టాన్ని వృథం చేయలేదు.పరమేష్ ఫోటోగ్రాఫితో ప్రత్యక్షంగా పరోక్షంగా 20 మంది యువకులకు ఉపాధి కూడా కల్పిస్తున్నాడు.ఇప్పుడు దొంగతుర్తి చుట్టూ ఉన్న గ్రామాలకు ఫోటోగ్రాఫర్ అంటే మొదట గుర్తొచ్చే పేరు పరమేష్ అనేలా అందరి ఇంట్లో మనిషిలా కలిసి పోయాడు. ఫ్రోటోగ్రఫీ అంటే పిచ్చి: పరమేష్ కొమ్ము పరమేష్ మాట్లాడుతూ తనకు చిన్నతనం నుంచి ఫోటోగ్రఫీ అంటే మక్కువ. ఫోటోలు దిగడం కంటే, తను తీసిన ఫోటోలు చూసి ఇతరులు మురిసిపోతుంటే ఆనందించేవాడని తెలిపారు. అలా తన వయసుతో పాటే ఫోటోగ్రఫీపై ప్రేమ పెరుగుతూ వచ్చి,ఫొటోగ్రఫీపైనే తన ధ్యాసంతా ఉండేదన్నారు. తన మనసులోని మాటను అమ్మానాన్నలతో పంచుకున్న తరువాత వాళ్లు తన నిర్ణయాన్ని స్వాగతిస్తారని అసలు ఊహించలేదన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే దొంగతుర్తిలో ఫోటో స్టూడియో పెట్టుకున్నానని తెలిపారు. 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తనకు సపోర్ట్ గా నిలిచిన స్నేహితులు, బంధువులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును మహమ్మద్ అహ్మద్ అలీకి అందజేస్తున్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

*-అంబర్ పేట జూన్ 11 (నిఘా న్యూస్):*

## పిడుగు పాటుకు పన్నెండు గొర్రెలు మృతి





**సిద్దిపేట, జూన్ 11 (నిఘా న్యూస్):** మంగళవారం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షములో పిడుగు పాటుతో పన్నెండు గొర్రెలు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం భూంపల్లి మండల పరిధిలోని అక్బర్ పేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన కొనపురం పెంటయ్య రోజులాగే తన గొర్రెల మందను తోలుకొని అడవికి వెళుచుండగా అక్బర్ పేట గ్రామ శివారు ప్రాంతంలోకి చేరుకోగానే ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవడంతో పాటు గొర్రెల మందపై పిడుగు పడడం వల్ల పన్నెండు గోర్లు మృతి చెందాయి. ఈ ఘటనతో తమ జీవనోపాధి కోల్పోయానని బోరుమని విలపించాడు. ఈ సంఘటన చూసిన గ్రామస్తులు పెంటయ్యను ప్రభుత్వమే ఆదుకొని ఉపాధి కల్పించాలని కోరారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు



**లోకేశ్వరం, జూన్ 11 (నిఘా న్యూస్):** లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లీ గ్రామంలోని ఎస్సి కాలనీలో అమర్చిన విద్యుత్ స్తంభాల తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారి జనజీవనానికి ఇబ్బందికరంగా ప్రాణాంతకంగా మారింది అని స్థానికులు వాపోతున్నారు. ఇదే విషయమై గత మూడు సంవత్సరాల నుండి విద్యుత్ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం శూన్యం అని స్థానికులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రిందికి వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయాలని స్థానికులు వారి ఆవేదన వ్యక్తం చేశారు.

## చంద్రగిరి అభివృద్ధికి సహకరిస్తా: లోకేష్



**చంద్రగిరి, జూన్ 11 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ శాసనసభాపక్ష నాయకుడిగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నిక కార్యక్రమం అట్టహాసంగాజరిగింది. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన టి.డి.ఎల్.పి సమావేశానికి తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆత్మీయంగాపలకరించిచంద్రగిరిపరిస్థితులనుఅడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నట్లు లోకేష్ తెలిపారని పులివర్తి నాని చెప్పారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని నారా లోకేష్ సూచించినట్లు తెలిపారు.



నారాయణపేట జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని గుంటిపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి లింగయ్య గుడి దగ్గర కొబ్బరికాయ కొట్టి మంగళవారం 28 వేలతో బోర్ పనులను ప్రారంభించారు. లక్ష్మి కాంత్ రెడ్డితో పాటు బిజెపి పార్టీ మండల నాయకులు సురేష్ చందు రవి తదితరులు పాల్గొన్నారు. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డికి అర్చకులతో పాటు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

*-నారాయణపేట, జూన్ 11 (నిఘా న్యూస్):*

## పంట కాలువను పూడ్చిన గుర్తు తెలియని వ్యక్తులు



**పాలేరు, జూన్ 11 (నిఘా న్యూస్):** రైతుల పంట సాగు కోసం తవ్విన కాలువను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పూడ్చివేశారు. తిరుమలాయ పాలెం మండలంలోని బచ్చోడు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డా,వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాలువను తానంచెర్ల కాలువను అనుసంధానం చేస్తూ కాలువను తవ్వారు.ఈ కాలువ బచ్చోడు గ్రామం నుండి హస్నాబాద్ మీదుగా బచ్చోడు తండా సమీపంలో కలుస్తుంది. కాగా ఈ కాలువను సుమారుగా వంద మీటర్లు దూరం వరకు కొందరు వ్యక్తులు పూడ్చివేశారు.ఈ పంట కాలువను తవ్విన భూముల రైతులకు అప్పటి ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించినప్పటికి కాలువను పూడ్చడంపై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి కాలువను పూడ్చి వారి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

## జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం




**భువనగిరి, జూన్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశము జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే, అడిషనల్ కలెక్టర్ (యల్.బి) గంగాధర్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ సీఈవో ఎన్.శోభారాణి, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్, జడ్పిటిసిలు, ఎంపీపీలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బక్రీద్ వ్యర్థాలు వేసేందుకు గార్బేజ్ కవర్లు

### రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్



**రాజేంద్రనగర్, జూన్ 11 (నిఘా న్యూస్):** శానిటేషన్ అధికారులు, సిబ్బంది సమన్వాయంతో పని చేస్తు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ రవికుమార్ అన్నారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఏలు, ఎస్ఎస్‌లు,డిప్యూటీ ఎస్‌డబ్ల్యుఎం అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రానున్న బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకోని వ్యర్థాల తొలగింపులో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలన్నారు. గార్బేజ్ కవర్లను ఇంటింటికి అందించి వ్యర్థాలను అందులో వేసి ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందించేలా చూడాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి వ్యర్థాలు బయటకు రాకుండా చూడాలన్నారు.ఓపెన్ పాయింట్లలో చెత్తచెదారాలు, వ్యర్థాలు పడకుండా చూసి వాటిని పూర్తిగా తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా అర్జున్ కుమార్తె వివాహం



**చెన్నై, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రముఖ నటుడు అర్జున్ ఇంట పెళ్లిబాజాలు మోగాయి. తమిళ సహాయ నటుడు తంబి రామయ్య కుమారుడు ఉమాపతితో అర్జున్ కుమార్తె ఐశ్వర్య వివాహం వైభవంగా జరిగింది. చెన్నైలోని అంజనాసుత శ్రీ యోగంజనేయస్వామి మందిరంలో బంధుమిత్రులు, పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో వీరి వివాహం జరిపించారు.

## జీరో విద్యుత్ బిల్లులను అమల్లోకి తేవాలి

### సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి



**రాజేంద్రనగర్, జూన్ 11 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేసి అందించాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో 6 గ్యారంటీలను కొన్ని అమలు చేయడం జరిగిందని ప్రధానమైనటువంటి హామీలను అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తె గృహజ్యోతి పథకం అమలు చేస్తామని చెప్పడం జరిగిందని గృహ జ్యోతి పథకం క్రింద వినియోగదారులకు 200 యూనిట్లు వరకు వచ్చే బిల్లులు జీరో క్రింద బిల్లులు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో జీరో బిల్లులను అమలు చేస్తున్నారని కానీ రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల తోపాటు గ్రేటర్ పరిధిలోకి వచ్చే అని డివిజన్లో కూడా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధాప్య పింఛన్లు 4వేలు, మహిళలకు 2500లు,గ్యాస్ సిలిండర్ 500లకే, ఇంకా అనేకమైనటువంటి హామీలు ఇవ్వడం జరిగింది. ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలన్నారు. అమలు చేయకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ గౌడ్,జి.సత్యం పాల్గొన్నారు.

# బాడీ బిల్డింగ్ క్రీడను అభివృద్ధి చేస్తాను

- **గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్ కుమార్**



**తిరుపతి, జూన్ 11 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ క్రీడను అభివృద్ధి చేస్తానని గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై.ప్రవీణ్ కుమార్ అన్నారు. వైయస్సార్ జిల్లా కడపలోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలమును మంగళవారం గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు వై.ప్రవీణ్ సందర్శించడం జరిగినదని ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ అధ్యక్షులుగా అయిన తర్వాత మొదటిసారిగా మంగళవారం సుబ్బిరెడ్డి కాలేజ్ దగ్గర ఉన్న కడపలోని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. ఆయనను బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఘనంగా స్వాగతాన్ని పలికి కేక్ కటింగ్ చేసి ఘనంగా సన్మానించడం జరిగినదని, ఈ సందర్భంగా బాడీ బిల్డింగ్ జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో జరగబోవు, పాలకొల్లు, కావలిలో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈ సంవత్సరం ఒక క్రీడా పోటీల క్యాలెండర్ ను త్వరలో తయారు చేయాలని రాష్ట్ర అసోసియేషన్ కి సూచించారు. వచ్చే నెల నుండి ప్రతి జిల్లాలో సందర్శించి జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేన్‌ల అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఇంకా ఏ జిల్లా వారైనా సరే బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించాలనుకున్న వారు తనను సంప్రదిస్తే తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఈ,వై కుమార్ ప్రధాన కార్యదర్శి ఎస్.యునుస్ భాష ఈ.సీ మెంబర్లు ఉదయ్ రమణ రాజా పాండే, సీనియర్ బాడీబిల్డర్లు పాల్గొన్నారు.

# సమస్యలపై పరిగి ఎమ్మెల్యేకు వినతి

### సానుకూలంగా స్పందించిన పరిగి ఎమ్మెల్యే



**హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా మణికొండ పరిధిలో వారి నివాసంలో కలసి సమస్యలను వివరించినట్లు అంజలీ తెలంగాణ అనాధల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షులు బి.వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ మహమ్మాదాబాద్ గ్రామం మండలం పరిధిలో గల తన భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తుందని, మహబూబ్ నగర్ కోర్ట్ క్లియర్ గా ఆర్డర్ ఇచ్చిందన్నారు. అయినా అక్రమదారులు దౌర్జన్యంగా కోర్ట్ ఆదేశాలను దిక్కరిస్తూ కబ్జాలు చేస్తున్నారని తెలిపారు. బొక్క తిరుపతయ్య, దొంగ డాక్యుమెంట్స్ తయారు చేసి దౌర్జన్యంగా 35 గుంటలు కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. గుద్దేటి కేశవులు అంజిలయ్య వారి కుటుంబం మొత్తం దాదాపు 30 మందిదాకా వచ్చి తనపైన దాడులు చేస్తున్నారని ఆరోపించారు. 30 ఏప్రిల్ 2017 న డూప్యూటీ సర్వేర్ వస్తే నోటీస్ ఇవ్వలేదని సర్వే ఆపారని తెలిపారు. తర్వాత 27 మే 2024 న సర్వే ఉంటే మ్మెల్యేతో చెప్పించి ఆపినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సపోర్టతో కబ్జాలు చేస్తున్నాం అంటున్నారని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఎడి, తహసీల్దార్, ఎస్ హెచ్ఓ మహమ్మాదాబాద్ కు చెప్పి న్యాయం చేయాలని వేడుకున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో కుమ్మరి సత్యనారాయణ మాదిగ జాతీయ నాయకులు వీఎస్.రాజు, రాష్ట్ర నాయకులు హైత రమేష్, జిల్లా నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

# నార్సింగి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





### 56.57 కోట్ల నిధులకు ఆమోదం

**నార్సింగి, జూన్ 11 (నిఘా న్యూస్):** నార్సింగి మునిస్పాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారం సమావేశ మందిరంలో నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు గాను 56.57 కోట్ల రూపాయలను ప్రవేశపెట్టి ఆమోదించారు.సీసీ రోడ్డు పనుల కోసం 13.52 కోట్లు,డ్రైనేజీ పనుల కోసం 8.45 కొట్లు,కమ్యూనిటీ హాల్ పనుల కోసం 22.12 కోట్లు,వైకుంఠ దామం పనులకు 2.62 కోట్లు, వీధి దీపాల పనులకు 2.55 కోట్లు,గ్రీనరీ పనులకు కోటి రూపాయలు,బోర్ మెటీరియల్,పారిశుధ్య కార్మికుల పనిముట్లు, ఇతర పనుల కోసం 6.31 కోట్లు కేటాయించారు. మొత్తం 56.57 కోట్లు ఆమోదించామని తెలిపారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేయిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చేసేందుకు తామంతా కలిసికట్టుగా పని చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గోపాల విజయ్, కమీషనర్ టి.ప్రవీణ్ కుమార్ రెడ్డి,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,డిఈ ఎన్.నర్సింహ్మరాజు, మేనేజర్ యోగేష్, ఇరిగేషన్ డిఈ రామ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 18 లక్షల నకిలీ కరెన్సీ పట్టివేత



**శంషాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** నెంబర్ ప్లేట్ లేని పల్సర్ బైక్ పై ఫేక్ కరెన్సీని తరలిస్తున్న ఓ వ్యక్తిని శంషాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.అటుగా బైక్ పై వస్తున్న వ్యక్తి పోలీసులను చూసి తడపడ్డాడు.దీంతో శంషాబాద్ పోలీసులకు అనుమానం వచ్చి బైక్ ను ఆపి అతన్ని పట్టుకొని నిలదీయడంతో ఫేక్ కరెన్సీ తరలిస్తున్నట్లు నిందితుడు అంగీకరించాడు.అతని వద్ద ఉన్న ఫేక్ కరెన్సీతో పాటు ద్విచక్ర వాహనాన్ని 3 ఒప్పో సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎస్పై ఎం.భాస్కర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం కర్నాటక రాష్ట్రం కొప్పల్ తాలూకా హొస లింగాపుర గ్రామానికి చెందిన కొరచ మురుగేష్(25) జేకే కంప్యూటర్స్ అండ్ జిరాక్స్ కేంద్రాన్ని అదే గ్రామంలో నిర్వహిస్తున్నాడు.ఈ క్రమంలో మురుగేష అన్న కొరచ రవిచంద్ర (42)అతని అన్నకొడుకు కొరచ యోగేష్(22)లతో కలిసి మురుగేష జిరాక్స్ షాపులో రూ.500 నోట్లను కలర్ జిరాక్స్ తీసినట్లు తెలిపాడు. అనంతరం కొరచ రవిచంద్ర సలహా మేరకు నగరంలోని శంషాబాద్ వరకు నకిలీ మూడు లక్షల డబ్బులను తీసుకురావాలని, శంషాబాద్లో ఓ వ్యక్తి కలిసి అసలు రూ.లక్ష ఇస్తాడని చెప్పడంతో మంగళవారం సాయంత్రం మురుగేష బైక్ పై బయలుదేరాడు. విశ్వసనీయంగా సమాచారం అందుకున్న పోలీసులు తొండుపల్లి గ్రామ పరిధిలోని జైభవానీ టిఫిన్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మురుగేష బైక్ పై వెళ్తు పోలీసులను చూసి ఆగిపోయి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో అనుమానం వచ్చి పోలీసులు మురుగేషను అడ్డుకొని నిలదీశారు. దీంతో నకిలీ నోట్లను తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి నకిలీ డబ్బు నోట్ల కట్టలు ఉన్న బ్యాగ్, రూ.18 లక్షల విలువ చేసే నకిలీ రూ.500 నోట్లు,ఒక ఒప్పో సెల్ ఫోన్, రూ.6500 నగదు, పల్సర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, మురుగేషను అరెస్ట్ చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మీడియాకు వివరాలను వెల్లడిస్తున్న ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి

### కారుతో మైనర్ బాలుడి భీభత్సం




**నార్సింగి, జూన్ 11 (నిఘా న్యూస్):** మైనర్ బాలుడు కారుతో భీభత్సం సృష్టించిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ జి.హరికృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలుడు బెలీనో కారు నెంబర్ టిఎస్09 ఎఫ్‌సి8171ను ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు తీశాడు. మైనర్ బాలుడు వాహనాన్ని వేగంగా,అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి ఒక మహిళ,అతడి కుమారుడిని ఢీ కోట్టాడు.అదే విధంగా దారిలో ఉన్న మరో మూడు వాహనాలను ఢీ కోట్టాడు.ఈ ప్రమాదంలో ఒక మహిళ తన కుమారుడికి స్వల్ప గాయాలైయ్యాయి. కొన్ని వాహనాలు డామేజ్ అయ్యాయని తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మైనర్ లకు లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వడం నేరమని అన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇచ్చిన వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ట్రాఫిన్ నిబంధనలకు ప్రతి ఒక్కరు పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రత్తిపాటిని కలిసిన అరవింద బాబు



**చిలకలూరిపేట, జూన్ 11 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావును నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. అనంతరం దుశ్వాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఐదేళ్ల అరాచకానికి శుభం కార్డు వేశామని,రాష్ట్ర అభివృద్ధి కోసం అంతా కలిసి పని చేయనుండడం సంతోషంగా ఉందన్నారు.ఎన్నికలకు ముందు ఎన్నో సవాళ్లు,అవమానాలు ఎదురైనా వెనుదిరుగక పోరాడి గెలిచిన ప్రతి కార్యకర్తకూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కపిలవాయ విజయ్ కుమార్,గొట్టిపాటి జనార్ధన్ బాబు పాల్గొన్నారు.

## నూతన జంటకు ఆశీర్వచనాలు



**మధిర, జూన్ 11 (నిఘా న్యూస్):** మాటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట పుల్లారావు మేనల్లుడు శేషం మధుబాబు,ఆకాంక్షల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ధారా బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య,ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పగిడిపల్లి డేవిడ్, టౌన్ బాధ్యులు మైలవరపు కోటేశ్వరావు,కొంగల ప్రసాద్, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి: మేయర్



**హైదరాబాద్, జూన్ 11 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. చాలా చోట్ల వరద నీరు రోడ్ల మీద నిలిచిపోయింది. ఈ నేపథ్యంలోనే జోనల్ కమిషనర్, ఎస్ఈ లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాలు, నాలాల దగ్గర పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఇప్పటివరకు అన్ని జోన్స్ లో పరిస్థితి నియంత్రణలో ఉందని జోనల్ కమిషనర్లు బదులిచ్చారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



**ఉప్పల్, జూన్ 11 (నిఘా న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలతో తోడుంటానని ప్రజలకు ఇచ్చిన మాట కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటు పడతానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ, నాచారం, రామంతపూర్, మల్లాపూర్, కుషాయిగూడ, చిలుక నగర్ తదితర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు ఆయన నివాసానికి వచ్చారు. ప్రజలు తమ సమస్యలను పరమేశ్వర్ రెడ్డికి తెలిపి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తాను నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు. అవసరమైన పనుల నిమిత్తం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# బడిబాటలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 11 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన విద్యా బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్థానిక రమణ గుట్టలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, పిల్లలచే ర్యాలీగా, విద్య ప్రాముఖ్యత, ప్రతిఒక్కరు చదువుకోవాలనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. జిల్లా కలెక్టర్ ఇంటింటికి తిరుగుతూ, ఇంట్లో చదువుకొనే పిల్లలు ఉన్నది, ఏ పాఠశాలలో చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని వారి పిల్లలను తప్పనిసరిగా చదివించాలని తెలిపారు. ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస్తూ కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, దీని ఫలితంగా ఇటీవలే వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత పెరిగిందని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలను సాధిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో రెగ్యులర్ గా ప్రతి నెల పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని, విద్యార్థుల పురోగతే లక్ష్యంగా ఎప్పటి కప్పుడు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

ప్రపంచంలోని అనేక దేశాలు విఫలమైన చంద్రయాన్ ప్రయోగాన్ని మన భారత శాస్త్రవేత్తలు విజయవంతం చేశారని, అటువంటి శాస్త్రవేత్తలు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పాలని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేర్చి డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఐఐటి, నీట్ ఫలితాల్లో మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని, క్రీడా పోటీలలో సైతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అధికంగా రాణిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకునే విధంగా తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంతకుముందు కలెక్టర్ స్థానిక ఎన్ఎస్సి కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు వచ్చినది అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, క్రొత్తగా ఎంతమంది నమోదు అయ్యింది అడిగి తెలుసుకున్నారు. బడి బాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేయాలని, డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి, తిరిగి చదువుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ హయాంలో ఎంతో సాధించాం

### దానిని కొనసాగించే ప్రయత్నం చేయాలి :ఎమ్మెల్యే

**జగిత్యాల,జూన్11(నిఘా న్యూస్):** దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. ఇప్పుడు అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అప్పుడే తెలంగాణ మరింతగా ముందుకు వెళ్లగలదన్నారు.

## లారీకిందపడి మహిళ మృతి

**మచిలీపట్నం,జూన్11(నిఘా న్యూస్):** లారీని ఓవర్‌టేక్ చేయబోతుండగా బైక్ పై నుండి మహిళ రోడ్డుపై పడింది.. ఆ లారీ టైరు ఆమెపై ఎక్కడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం మచిలీపట్నం బుట్టాయిపేట సెంటర్ లో జరిగింది. రేపల్లెకు చెందిన మోపిదేవి రాజేశ్వరి అనే మహిళ తన భర్త, కుమారుడితో కలిసి తాళ్లపాలెంలో జరిగిన ఓ శుభ కార్యక్రమానికి హాజరై తిరిగి బైక్ పై బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న బైక్ ఎదురుగా వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేయగా రాజేశ్వరి కింద పడిపోయింది. రాజేశ్వరి మీద నుండి లారీ టైర్ ఎక్కడంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నేడు టెట్ ఫలితాల విడుదల

### అధికారిక వెబ్‌సైట్లో పెట్టనున్న విద్యాశాఖ

**హైదరాబాద్,జూన్11(నిఘా న్యూస్):** తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫలితాలు జూన్ 12న బుధవారం విడుదల కానున్నాయి. టీచర్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు టెట్ ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టెట్ రాసిన అభ్యర్థులు ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో మే 20 నుంచి జూన 2 వరకు టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మొదటి సారిసగా ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించారు. టెట్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 3న అధికారులు విడుదల చేశారు. దానిపై అభ్యంతరాలు స్వీకరించి తుది ఆన్సర్ కీని రూపొందించింది. జూన్ 12న ÷నైల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను వెల్లడించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి టెట్ పరీక్షలకు మొత్తం 2,86,381 దరఖాస్తు చేసుకోగా.. వారిలో పరీక్షలకు 2,36,487 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో పేపర్-1 పరీక్షకు మొత్తం 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా పేపర్-2 పరీక్షకు 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉండటంతో ఉపాధ్యాయ ఉద్యోగార్థులు టెట్ పరీక్షకు ప్రాధాన్యమిస్తారు. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుంది. కాబట్టి బీఎడ్, డీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులు టెట్ పరీక్షలో మంచి స్కోర్ సాధించేందుకు పోటీపడు తుంటారు. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను 60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.మరోవైపు టెట్ ఫలితాలను వెల్లడించనుండగా.. తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ-2024 దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. ఆన్‌లైన్ దరఖాస్తు పక్రియ మార్చి 4న ప్రారంభంకాగా... డీఎస్సీకి ముందు టెట్ నిర్వహణ తప్పనిసరి అని కోర్టు ఆదేశించడంతో ఏప్రిల్ 2తో ముగియాల్సిన గడువును జూన్ 20 వరకు పొడిగించారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 17 నుంచి 31 వరకు టీఎస్ డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే డీఎస్సీకి కూడా ఇప్పటి వరకూ పెద్దగా దరఖాస్తులు రాలేదు. పోస్టులు పెరిగినా కొత్తగా వచ్చిన దరఖాస్తులు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీని ప్రకటించింది. దీనికి కొత్తగా 37,700 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. దీంతో మొత్తం దరఖాస్తుల సంఖ్య 2.14 లక్షల మంది వరకు దరఖాస్తులు సమర్పించారు. జూన్ 12న టెట్ ఫలితాలు వెలువడితే.. డీఎస్సీ కోసం దరఖాస్తు చేసుకునేవారిక సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టరాదు

**ఏలూరు, జూన్ 11 (నిఘా న్యూస్):** వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించడాన్ని లెఫ్ట్ పార్టీల నేతలు తప్పుడుపడుతున్నారు. ఇది ఉచిత విద్యుత్ పథకం ఎత్తివేసే కుట్రలో భాగమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పంపు సెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపును వెంటనే నిలుపుదల చేయాలని, విద్యుత్ మీటర్లు బిగించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కొత్తగా ఏర్పడబోతున్న చంద్రబాబు ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని అన్నారు.

రైతులు దీర్ఘకాలం పోరాటాలు చేసి వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్‌ను సాధించు కోవడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్ పథకానికి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం రైతుల మెడలో ఉరితాళ్ళు వేయడమే అన్నారు.

ఉచిత విద్యుత్ పథకానికి మంగళం పాడేందుకే జగన్ ప్రభుత్వం జీవోను తెచ్చిందన్నారు. మోటార్లకు మీటర్లు బిగించడమంటే రైతుల మెడలకు ఉరితాళ్ళు బిగించడమేనని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే జీవో రద్దు చేయాలని అన్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

**తిరుమల,జూన్11(నిఘా న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం పడుతోందని టిటిడి అధికారులు తెలిపారు. బుధవారం నుంచి పాఠశాలలు ప్రారంభం కానుండటంతో రద్దీ ఒక్కసారిగా పెరిగిందని తెలిపారు. ఉచిత సర్వ దర్శనానికి 31 కంపార్ట్ మెంట్లలో యాత్రికులు ఉన్నారని.. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులకు శ్రీవారి దర్శనం మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని తెలిపారు. కాగా నిన్న శ్రీవారి హుండీ ద్వారా రూ.3.70 కోట్ల ఆదాయం వచ్చినట్లు టిటిడి అధికారులు తెలిపారు.

## వేధింపులతో మహిళ ఆత్మహత్య

### వ్యవక్తిపై చర్యల తీసుకోవాలంటూ ఆందోళన

**కాకినాడ,జూన్11(నిఘా న్యూస్):** న్యాయం కోరుతూ తూర్పు గోదావరి జిల్లా అమరవల్లి గ్రామస్తులు మంగళవారం ఉదయం ఉప్పాడ, మూలపేట రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. గ్రామస్తుల వివరాల మేరకు ఇటీవల అమరవల్లి గ్రామానికి చెందిన బోర కనకదుర్గ (32) రామన్నపాలెం ఉప్పుటేరులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆమెను బోరా చిన్న రమణ రెడ్డి అనే వ్యక్తి మానసికంగా వేధించేవాడని ఆ కారణంతో ఆమె గత నెల ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. అయితే చిన్న రమణ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు వాపోయారు. మంగళవారం ఉదయం ఉప్పాడ, మూలపేట రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. పరారీలో ఉన్న చిన్న రమణ రెడ్డిని పట్టుకొని పోలీసులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. కుటుంబ సభ్యులకు మద్దతుగా సిపిఎం నాయకులు గుత్రాల అప్పారెడ్డి, కే నాగేశ్వరరావు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గన్నారు. కుటుంబ సభ్యులకు న్యాయం జరగకపోతే ఉద్యమం ఆపేది లేదని స్పష్టం చేశారు. రోడ్డుపై అమరవల్లి గ్రామస్తులు బైఠాయించడంతో అటుగా వెళ్లే రాకపోకలు స్తంభించాయి.

# పేదల రక్తం పీల్చుతున్న ప్రవేట్ పాఠశాలలు

- ప్రవేట్ పాఠశాలల్లో అర్హత లేని టీచర్లు
- సిబిఎస్ఈ ఐఐటి పేరున అదనపు దోపిడీ
- మామూళ్ల మత్తులో విద్యాశాఖ
- అవినీతి అధికారులను విధులనుంచి తొలగించాలి




**సంగారెడ్డి, జూన్ 11 (నిఘా న్యూస్):** చదువులు సమాజ ప్రగతికి మెట్టు. చదువు లేని ప్రగతికి విరోధి మారుతుంది అనడటంలో సందేహాలు లేవు. ఇది జగమెరిగిన సత్యం. కానీ నేడు విద్యా లయాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. చదువులు సంస్కారం నేర్పుతాయనే నానుడి ఉన్నా నేడు కొత్త నిర్వచనం శ్రీకారం చుట్టూ తున్నాయి ప్రవేట్ పా ఠశాలలు. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కల్గిన టీచర్లచె బోధన ఉన్న ప్రజలు ప్రవేట్ పాఠశాలలపై దృష్టి పెట్టడం వారికి విద్యా వరంగా మారింది. నాడు విద్యా నేర్పే వారు గురువులుగా భావించి పూజించే వారు నేడు విద్యా నేర్పుతున్న గురువులే సిండికెట్ గా మారి విద్యా వ్యాపారం చేస్తున్నారు. రెక్కడితేనే డొక్కాడని కార్మికులకు మధ్య తరగతి కుటుంబల పిల్లలకు ప్రవేట్ విద్యా అందని ద్రాక్షలా తయారు అయింది అనడంలో సందేహం లేదని చెప్పక తప్పటం లేదు సంగారెడ్డి జిల్లాల్లో రోజుకో కొత్త పేరుతో పుట్టా గొడుగుల్లా ప్రవేట్ పాఠశాలలు వెలుస్తున్నాయి ప్రతి ప్రవేట్ పాఠశాల ప్రభుత్వ నియమాలకు లోబడి ఏర్పాటు చేయాలనే నియమాలు ఉన్నాయి. పెద ప్రజలను ఆకర్షించడానికి నాణ్యమైయిన విద్య అందిస్తామని ప్రజలను అధికారులను నమ్మిస్తూ ప్రవేట్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆ పాఠశాలలో విద్యా అంతంతా మాత్రమే ఉన్న ఫీజులు అడ్డగోలుగా వసూల్ చేస్తున్నారు. నర్సరీ ఎల్ కే జీ తరగతులకు 35 వేల నుంచి 50 వెలు ఫీజులు వసుల్ చేస్తున్నారు. 5 నుంచి 10 తరగతి వరకు 60 నుంచి 70 వేల వరకు దండు కొట్టున్నారు. ఏ ప్రవేట్ పాఠశాలల్లో ఫీజుల నియాత్రణ లేక పోవడం పై విచారం వ్యక్తం చేస్తున్నారు పిల్లల పేరెంట్స్. ఈ అక్రమ ఫీజు వసూల్ దందా పై విద్యార్థి సంఘాలు అనేక పోరాటాలు చేస్తూనాయి. జిల్లా విద్యా శాఖ అధికారులకు పిర్యాదులు చేసిన ఏ ఒక్క ప్రవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోక పోవడం విచారకరం. దీంతో ప్రవేట్ పాఠశాలలో యాజమాన్యాలు రెచ్చి పోతున్నారు. ఏ ఒక్క కనీస సౌకర్యాలు ఉండవ్ కానీ ఫీజులు మాత్రం ఘనంగా ఉంటాయి. ప్రవేట్ బిల్డింగ్ లల్లో ఇరుకు స్థలాల్లో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. కనీసం పిల్లలు ఆడుకోవడానికి స్థలం కనిపించవు. స్పెషల్ టూర్ ఫీజులు ప్యాకేజీ ఫీజులు లంటు ముక్కు పిండి వసూల్ చేయడమే ఫనిగా పెట్టు కొన్నారు. ఏ ప్రవేట్ పాఠశాలల్లో కనీస అర్హత కల్గిన బోధకులు ఉండారు. ఫీజులు మాత్రం కార్పొరేట్ లెవల్ లో వసూల్ చేస్తున్నారు. నిత్యం శ్రమను నమ్ముకోని కష్టం చేసే ప్రరిశ్రమల కార్మికులకు, రోజు వారి కూలీలకు ప్రవేట్ పాఠశాల యాజమాన్యం విద్యాకు దూరం చేస్తున్నారు. విద్యార్థులు చదువుకునే పుస్తకాలు సైతం వారు చెప్పిన ధరలకే కొనుగోలు చేసుకోవాలి. టై ష్యు బెల్టు పాఠ్యపుస్తకాలు వారు సూచించిన షాపుల్లోనే కొనుగోలు చేసుకొవాలి. ప్రవేట్ పాఠశాలల్లో ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేసి నయా విద్యా దందా కొన సాగిస్తున్నారు. జిల్లా విద్యా శాఖ పూర్తిగా మామూళ్ల మత్తులో ఉండి కళ్ళలేని కబొదుళ్ళ ఉండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా చట్టం తుంగలో తొక్కిన యాజమాన్యాలపై చర్యలు చేపట్టని అధికారులను విధుల్లో ఉంచారదని పేర్కొంటున్నారు. ఈ విద్యా వ్యాపారంను అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతయినా ఉందనేది పిల్లల తల్లి దండ్రులు పేర్కొట్టున్నారు. విద్యా సేవ అనే దృక్పథంతో పెట్టిన నేడు పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులు పెంచాలని అంటే పేరెంట్స్ కమిటీ మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. కానీ విరుద్ధంగా ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి దండు కొట్టున్నారు. అర్హత లేని టీచర్లతో బోధించి అధిక ఫీజులు దండు కొట్టున్నారు. ఫీజు నియంత్రణ చేపట్టాలని జిల్లా విద్యా శాఖ ఎం ఈ వో లకు ఫిర్యాదులు చేసిన ఏక్కడి గొంగడి అక్కడే అనే చెందనంగా ఉండటంపై పిల్లల తల్లి తండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా చట్టం కాపడటం. చేతగాని అధికారులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యా ముసుగులో మహా దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు. ప్రవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని పిల్లల తల్లి తండ్రుల అభిప్రాయం గట్టిగా వినిపిస్తున్నారు. ఇక నైయిన జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక ఫీజులు నియత్రించాలని పిల్లల పేరెంట్స్ కోరుతున్నారు.

# మాస్టర్ మైండ్స్ పాఠశాల సీజ్

- విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న విద్యాశాఖ
- నిబంధనల పేరుతో లంచాల వసూళ్లు
- ఏ ఐ వై ఎఫ్ ఫిర్యాదుతో పాఠశాలను సీజ్ చేసిన అధికారులు
- ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్






**ఉప్పల్, జూన్ 11(నిఘా న్యూస్):** విద్యా శాఖ గుర్తింపులేని మాస్టర్ మైండ్స్ పాఠశాలను సీజ్ చేయాలని, గుర్తింపు లేని పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాకాధి కారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ హనుమసాయి నగర్‌లోని అనధికార మాస్టర్ మైండ్స్ పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఉప్పల్ మండల విద్యాశాకాధికారి ఆదేశాల మేరకు సీఆర్ పీ స్వప్న పాఠశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ ఆగడాలు అధిక మయ్యాయని, ఈ పాఠశాలలను కట్టడి చేయడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు ధ్వజమెత్తారు. జీ ఓ.నెం.1 కు వ్యతిరేకంగా నూతన పాఠశాల ఏర్పాటుకు ఆటస్థలం, మెరుగైన తరగతి గదులు,ఫైర్ సేఫ్టీ ఇతర మౌలిక సదుపాయాలతో పాటు విద్యాశాఖ నుండి పూర్తి స్థాయి అనుమతులు, గుర్తింపు పొందాలి. కానీ,ఇవేవీ పొందకుండా విచ్చలవిడిగా అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్య శాఖ నిబంధనలకు పాతర వేస్తూ ధనార్జనే ధ్యేయంగా మాస్టర్ మైండ్స్ యాజమాన్యం వ్యవహరిస్తున్నారన్నారు. అదే విధంగా పక్కపక్కనే పాఠశాలలకు ఏవిధంగా అనుమతులు ఇస్తారో అధికారులు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా విద్యాశాకాధికారులు మామూళ్లకు అలవాటు పడ్డారని,కార్పొరేట్ పాఠాశాలలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని ధ్వజమెత్తారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా గుర్తింపు లేని విద్యాసంస్థల పై ఏఐవైఎఫ్ నిరంతర పోరు నిర్వహిస్తుందని వారు అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠాశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శేఖర్, కిరణ్, కళ్యాణ్, మాజీద్, మహేష్, అజీమ్ పాషా, శ్రీకాంత్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ మోజులో... అప్పుల పాలవుతున్న తల్లిదండ్రులు

- ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు నిధులు కేటాయించక పోవడం శోచనీయం
- కలెక్టర్, డీఈఓలు ప్రభుత్వ పాఠశాలలను ఒక్కసారైనా సందర్శించండి
- డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్



**బాలాపూర్, జూన్ 11 (నిఘా న్యూస్):** స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలకు ప్రభుత్వం నుండి జీఓలు ఉన్నా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కోసం నిధులు కేటాయించక పోవడం శోచనీయమని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ విచారం వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అవుతున్న తరుణంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ రఘు నాయక్ లతో కలిసి కార్పొరేషన్ లోని పాఠశాలలో జరుగుతున్న పనులను సమీక్షించారు. అనంతరం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ ఓ కృష్ణయ్యతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించగా వారు ఆయా పాఠశాలలో స్కావెంజర్లు, స్వీపర్లు కూడా లేరని తెలిపారని అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐదారు వందల మంది విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురువుతున్నారని అన్నారు. కొన్ని సంస్థలు ప్రార్ధన మందిరాలకు అడుగక ముందే కోట్ల రూపాయల ఇస్తాయని, నిరుపేదలు చదివే ప్రభుత్వ పాఠశాలలకు నిధులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఇటీవలే కొన్ని పాఠశాలల్లో టాయిలెట్లు లేక విద్యార్థినిలు ఇబ్బందిపడుతున్నారని వివిధ ప్రసార మాధ్యమాల లో ప్రసారమైందని తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి కోసం 281కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే స్కూళ్లకు కేవలం 20 లక్షల నిధులు కేటాయించడం ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కానీ, ప్రైవేటు సంస్థలు కానీ ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి మరుగుదొడ్ల నిర్వహణ సమస్య శాశ్వతంగా పరిష్కరించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించాలంటే విద్య అందించడం తప్పనిసరని, విద్యపై నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. స్థానిక సంస్థలలో ప్రజా ప్రతినిధులు అధిక నిధులు కేటాయించి పేదల పట్ల తమ చిత్తశుద్ధి చాటుకోవాలని అన్నారు. తన 23 సంవత్సరాల రాజకీయ జీవితంలో మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య పై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. విద్య ప్రైవేటీకరణ కావడంతో బడుగు బలహీన వర్గాలు, మైనారిటీ వర్గాలకు నాణ్యమైన విద్య దూరమైందని అన్నారు. ప్రైవేటు విద్య మోజులో పేదలు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు గుళ్లకు, చర్చిలకు డబ్బులు ఇవ్వకుండా పాఠశాలలకు ఇస్తే పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉంటారని అన్నారు.

# కేశంపేటలో మైనింగ్ మాఫియా ఆగడాలు

జడ్పీ సమావేశంలో కేశంపేట సమస్యలపై గళం విప్పిన జెడ్పిటిసి

మైనింగ్ మాఫియా పై చర్యలు తీసుకోండి



**షాద్ నగర్/కేశంపేట, జూన్ 11(నిఘా న్యూస్):** షాద్ నగర్ నియోకవర్గంలోనీ కేశంపేట మండలంలో మైనింగ్ మాఫియా నిబంధనలు పాటించకుండా కార్యక్రమాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశంలో ఆమె మండల సమస్యలపై గళం విప్పారు. మండలంలో ఉన్న మైనింగ్ వ్యాపారులు లైసెన్స్ ఓనర్స్ పాటించకుండా ఇష్టానుసారంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో మైనింగ్ పూర్తయిన ప్రదేశాలను జాగ్రత్తలు తీసుకోకుండా వదిలి వేయడంతో అందులో ఈతకు వెళ్లి యువకుడు చనిపోయిన సంఘటనలు వివరించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమయపాలన పాటించక పోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యను పరిష్కరించాలని కోరారు.కరోనా సమయం నుండి మండలంలో ఆర్టీసీ బస్సుల కొరత ఏర్పడడంతో దూర ప్రాంతాలకు వెళ్లాలంటే వృద్ధులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. రేపటినుండి మండలంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. వర్షాకాలంలో గ్రామాలలో విద్యుత్ సౌకర్యం మెరుగుపరిచి మంచి విద్యుత్ అందియాలని తెలిపారు అంగన్వాడి కేంద్రాలలో వర్షాకాలంలో పరిశుభ్రమైన ఆహారాన్ని అందించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఉందన్నారు.

# రాధక్క(నిర్మల) మృతి ఉద్యమానికి తీరనిలోటు



**జవహర్‌నగర్, జూన్ 11 (నిఘా న్యూస్):** గోదావరిలోయ ప్రతిఘటన పోరాట నిర్మాత, అమరుడు కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి సతీమణి రాధక్క అలియాస్ నిర్మలక్క(80) మరణం, గోదావరిలోయ భారత విప్లవ ప్రతిఘటనోద్యమానికి తీరనిలోటు అని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు మంగళవారం పంపిన ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని తన నివాస గ్రుహంలో తుదిశ్వాస విడిచారని ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ తెలిపారు.

# మృత కళేబరాల మాంసంతో పసందైన బిర్యాని

- మండలంలో జోరుగా సాగుతున్న చీకటి వ్యాపారం
- జబ్బు చేసి మరణించిన గొర్రెలను ద్విచక్ర వాహనాలపై రవాణా
- హోటళ్లకు, కటిక షాపులకు సరఫరా చేస్తున్న వ్యాపారులు





**పాలేరు, జూన్ 11 (నిఘా న్యూస్):** ఇటీవల కాలంలో వివిధ జిల్లాల పరిధిలోని పలు పెద్దపెద్ద హోటళ్ళు , రెస్టారెంట్లపై తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులకు, అయితే ఈ తనిఖీల్లో విస్తుత పోయే నిజాలు బయటపడ్డాయి, కుళ్ళిన మాంసాన్ని నిల్వ ఉంచి బిర్యానీ వండి వినియోగ దారులకు సరఫరా చేస్తున్నారు హోటల్ యజమానులు. కనీస ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న వంటగదిలోనే వంటలు చేస్తూ అధిక రేట్లు వసూలు చేస్తున్నారని తేలడంతో కొన్ని హోటళ్లకు నోటీసులు ఇచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులు. జబ్బు చేసి మరణించిన గొర్రెలను ద్విచక్ర వాహనాలపై రవాణా. అయితే అసలు సమస్య ఇక్కడే మొదలైంది. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో బయటపడ్డ కుళ్ళిన మాంసం ఎక్కడి నుంచి వస్తుందా, అనే సందేహాలు ప్రజలకు లేకపోలేదు.! తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొందరు వ్యక్తులు జబ్బు చేసిన, చనిపోయిన గొర్రెలను అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి వాటిని ద్విచక్ర వాహనాలపై రవాణా చేస్తున్నచేస్తున్నారని తేలింది. అయితే ఆ జబ్బుచేసిన, చనిపోయిన గొర్రెలను ఎవరికి అమ్ముతున్నారనేదే.ప్రజల్లో మెదులుతున్న ప్రశ్న. అయితే కొందరు గొర్రెల వ్యాపారులు మాత్రం ఆ గొర్రెలను పెద్ద పెద్ద హోటళ్లకు, రెస్టారెంట్లకు, కటిక షాపులకు అమ్ముతున్నాడని, ఆ గొర్రెల మాంసాన్నే బిర్యాని చేస్తూ కటిక షాపులలో అమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు. అదే నిజమైతే వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి, చనిపోయిన, జబ్బు చేసిన గొర్రెలను ద్విచక్ర వాహనాలపై రవాణా చేస్తున్న ముఠాను ఆరా తీసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజా సంఘాల, నాయకులు కోరుకుంటున్నారు.

# డబుల్ ఇండ్ల కబ్జాలను అడ్డుకున్న అధికారులు



**దేవరుప్పుల, జూన్ 11 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం, కామారెడ్డి గూడెం, కడవెండి గ్రామాలలో అసంపూర్తి దశలో నిర్మితమై ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లలో స్థానికంగా ఉన్న గ్రామస్తులైన పేదలు ఎటువంటి అనుమతులు లేకుండా ఇండ్లలోకి ప్రవేశించగా దేవరుప్పుల మండల తహశీల్దార్ ఐ.హుస్సేన్,పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి,నాయభ్ తహశీల్దార్ నవీన్ కుమార్,దేవరుప్పుల మండల ఎస్సై చెన్న కేశవులు వారి సిబ్బంది,హౌజింగ్ ఏ.ఈ రమేష్ లతో కలిసి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఆక్రమణ చేసుకున్న గ్రామస్తులైన పేదల వద్దకు వెళ్ళి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి అయిన తరువాతనే అధికారుల అనుమతులతో గ్రామంలో గ్రామసభలు నిర్వహించుకుని లబ్దిదారులను ఎంపిక చేసిన తరువాత ఇండ్ల మంజూరి జరుగుతుందని,అప్పటి వరకు ఇండ్లను ఖాళీ చేయాలని వాళ్ళు గ్రామస్తులకు సూచించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మోలుగూరి రమేష్,పులిపంపుల భాస్కర్,చింత నిఖిల్,కాంట్రాక్టర్ యాదగిరి,గ్రామస్తులున్నారు.

# అక్రమ నిర్మాణాలను పరిశీలించిన డిఎల్ పిఓ



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 11(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని గౌరెల్లి గ్రామంలో సర్వే నం.191లో ల్యాండ్ కన్వర్షన్ లేకుండా పూర్తి చేసిన నిర్మాణం , పదుల సంఖ్యలో ఫిర్యాదులు, ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే గత పంచాయతి కార్యదర్శిలతో రెండు సంవత్సరాల క్రితం అగ్రికల్చర్ ల్యాండ్ అక్రమ పర్మిషన్ లు తీసుకోవడం జరిగిందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుకు మేరకు మంగళవారం డి ఎల్ పి ఓ మంద సాధన అట్టి అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వినోద, పంచాయతి కార్యదర్శి శశిధర్, ఎంపీటీసీ గ్యార బాల లింగ స్వామి, బి ఎస్ పి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ , చంచల దన్ రాజ్, చంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్ హోళ్లు తెరిస్తే కఠిన చర్యలు

- నిబంధనలపై క్రిమినల్ కేసుల నమోదు
- జలమండలి పరిధిలోని మ్యాన్ హోళ్లకు సేఫ్టీ గ్రిల్స్
- అందుబాటులో ఎయిర్ టెక్ మిషన్లు,ఇతర వాహనాలు
- జీహెచ్ఎంసీ, పోలీసుల సమన్వయంతో పనులు



**హైదరాబాద్, జూన్ 11(నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మహా నగరంలోని రహదారులు, ఇతర ప్రాంతాల్లో ఉన్న మ్యాన్ హోళ్లను తెరిస్తే కఠిన చర్యలుంటాయని జలమండలి అధికారులు హెచ్చరించారు. వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అధికారులు పలు సూచనలు చేశారు. వర్షాకాల ప్రణాళికలో భాగంగా జలమండలి ఇప్పటికే అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. లోతైన మ్యాన్ హోళ్ల తో పాటు 25 వేలకు పైగా మ్యాన్ హోళ్లపై ఇప్పటికే సేఫ్టీ గ్రిల్స్ బిగించారు. ప్రధాన రహదారుల్లో ఉన్న వాటిని కవర్స్ తో సీల్ చేసి, రెడ్ పెయింట్ ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ), సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్ (ఎస్పీటీ) వాహనాలను రంగంలోకి దింపారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి రక్షణ పరికరాలు అందించారు. ఈ బృందాలకు కేటాయించిన వాహనాల్లో జనరేటర్ తో కూడిన డీ వాటర్ మోటార్ ఉంటుంది. దీని సాయంతో వర్షపు నీటిని తొలగిస్తారు. వీరంతా ఆయా ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండి పనిచేస్తారు. అధికంగా నీరు నిలిచే ప్రాంతాలపై ఈ బృందాలు ప్రధానంగా దృష్టి సారిస్తాయి. వీటితో పాటు ఎయిర్ టెక్ మిషన్లు సైతం అందుబాటులో ఉన్నాయి. మ్యాన్ హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలు (సిల్ట్) ని ఎప్పటికప్పుడు తొలగిస్తారు.

## సెక్షన్ కు ఒక బృందం ఏర్పాటు

మ్యాన్ హోళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రతి సెక్షన్ నుంచి సీవర్ ఇన్ స్పెక్టర్ నేతృత్వంలో ఒక సీవరేజీ బృందం ఏర్పాటు చేశారు. వీరు ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో వారి పరిధిలోని ప్రాంతాలకు వెళ్లి పరిస్థితి పర్యవేక్షిస్తారు. చోకేజీ, వాటర్ లాగింగ్ పాయింట్లను జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో ఎప్పటి కప్పుడు క్లియర్ చేస్తారు. ఎక్కడైనా మ్యాన్ హోల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనించినా లేదా ఇతర సమస్యలు, ఫిర్యాదులుంటే జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. దగ్గర్లోని జలమండలి కార్యాలయాల్లో నేరుగా సంప్రదించవచ్చు.

## చట్టం ఏం చెబుతోంది

ఎవరైనా పౌరులు, అనధికార వ్యక్తులు అధికారుల అనుమతి లేకుండా మ్యాన్ హోళ్లపై ఉన్న మూత తెరచినా, తొలగించినా హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి యాక్ట్ 1989, సెక్షన్ 74 ప్రకారం నేరం. దీన్ని అతిక్రమించి, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారు. నిందితులకు జరిమానా విధించడంతో పాటు కొన్ని సార్లు జైలు శిక్ష కూడా వేసే అవకాశముంది.

# ఉన్నవి రెండే చెట్లు... అమ్ముతున్నది వందల లీటర్ల కల్లు

డ్రగ్స్ కలిపి చెట్టు కల్లు అమ్ము తున్నారని గ్రామస్తుల నిరసన




**బైంసా, జూన్ 11 (నిఘా న్యూస్):** డ్రగ్స్ కలిపి చెట్లకల్లునీ అమ్ముతూ, మాఊరి యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, తానూరు మండలం మహాలింగి గ్రామస్తులు వాపోతున్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని ప్రొబిషనల్ అండ్ ఎక్సైజ్ కార్యాలయన్ని గ్రామస్తుల చుట్టు ముట్టారు. గ్రామంలో ఉన్నది రెండు చెట్లని డ్రగ్స్ కలిపి వందల లీటర్ల చెట్ల కల్లును తయారు చేస్తున్నారని, దీంతో యువత డ్రగ్స్ మత్తులో పడి అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. తప్పని గ్రామస్తులు తెలిపితే దుర్భాషలాడుతూ, పైపైకి వస్తున్నారని సిఐకి తెలియజేశారు. డ్రక్స్ కలిపి కల్లు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు.

# టీటీడీ పీఆర్ ఓగా నీలిమ



**తిరుపతి, జూన్ 11(నిఘా న్యూస్):** టీటీడీ పీఆర్ ఓగా నీలిమ సోమవారం టీటీడీ పరిపాలనా భవనంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పిఆర్ఓ గా పనిచేస్తున్న టి. రవికి నాలుగు నెలల క్రితం సీపీఆర్ గా ఉద్యో గోన్నతి లభించడంతో ఆ స్థానంలో నీలిమ పీఆర్ఎగా బాధ్యతలు చేపట్టారు. నూతన పీఆర్ఎకు పలువురు జర్నలిస్టులు, ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com